https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 156 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం,అక్టోబర్,11, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-


"అక్షరమే ఆయుధంగా...
ప్రజలే బలంగా...
18 ఏళ్లుగా విశ్వసనీయతతో సాగుతున్న
'డీకే చాటింపు' అక్షర ప్రస్థానం."
18th Anniversary
డీకే చాటింపు
18 వసంతాలు... ప్రజల విశ్వాసం...
నిజాన్ని నిర్భయంగా చాటే 'డీకే చాటింపు' కి
హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
నిజాన్ని చాటుతూ... ప్రజల గొంతుకగా నిలుస్తూ... 18 ఏళ్ల విజయవంతమైన ప్రస్థానం — డీకే చాటింపు.
17 ఏళ్ల అక్షర ప్రయాణం.. ప్రజల అడరదే చిరస్థాయి బలం... మరిన్ని విజయవంతమైన సంవత్సరాలకు నాంది.

ఢిల్లీలో హైటెన్షన్...
నలుగురు మాజీ సీఎంలు అరెస్ట్..



న్యూఢిల్లీ,అక్టోబర్,10:ఢిల్లీ: జంతర్‌మంతర్ వద్ద అరెస్టుల పర్వం కొనసాగుతుంది. జంతర్‌మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన నిరసనకు బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ వద్దకు వస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా మాజీ సీఎంలు పినరయి విజయన్,మాణిక్ సర్కార్‌నుఅరెస్టు చేశారు. దీంతో జంతర్ మంతర్‌వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. సెంట్రల్ ఢిల్లీలోని సౌత్ అవెన్యూలో బస్ స్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ఆమె పార్టీకి చెందిన పలువురు ఎంపీలతో పాటు అదుపులోకి తీసుకున్నారు. మమతాతో పాటు ఆమె పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకుని బస్సులో తరలించారు. నిరసన సమయంలో మమతా బెనర్జీ నోటికి బ్యాండేజ్ వేసుకుని కూర్చున్నారు. అరెస్టుల అనంతరం మమత మాట్లాడూతూ "ప్రభుత్వం మాతో దురుసుగా ప్రవర్తిస్తోంది.ప్రజల గొంతును బలోపేతం చేయడానికి మేము, భారత కూటమిగా, మా పోరాటాన్ని కొనసాగిస్తాము," అని ఆమె అన్నారు. అదేవిధంగా ఉదయం నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోలీసుల నిర్బందంలో ఉండగా నిరసనలో చేరడానికి తన ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా, ఆయనను కూడా అదుపులోకి తీసుకున్నారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్‌లతో సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఛత్రసాల్ స్టేడియంలోని నిర్బంధ కేంద్రానికి తరలించారు. కాగా సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తంగా మారింది. సీజేపీ నిరసనకు మద్దతుగా వస్తున్న వారిని ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆందోళనలకు తరలివస్తున్న సీజేపీ నేతలు అభిజిత్ దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ రాంకాను విమానంలోనే పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో తీవ్రమైన ఆంక్షలు కొనసాగుతున్నాయి. సీఈసీకి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళలనలకు ప్రభుత్వం అనుమతి లేకపోవడంతో ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేస్తున్నారు.

12న ఎల్ నినో పై
మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం

డీకే చాటింపు ప్రతినిధి, (హైదరాబాద్):
రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈనెల 12 మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వంచేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగినవిద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగాచర్చించారు.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది.వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘంరూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు,సూచనలపై ముఖ్యమంత్రి గారు నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.



తెలంగాణ సంస్కృతి బతుకమ్మ: గద్వాల్ విజయలక్ష్మి

డీకే ప్రతినిధి,(హైదరాబాద్): బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఆమే పేర్కొన్నారు.తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని విజయలక్ష్మి ఆకాంక్షించారు.



సీజేపీ నిరసనల వేళ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం..

న్యూఢిల్లీ,అక్టోబర్,10: సీజేపీ నిరసనల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా నుంచి ఫేక్ లేదా తప్పుడు సమాచారంతో పేర్లను తొలగించేందుకు జరిగే ప్రయత్నాలకు చెక్ పెట్టేందుకు భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఒక వ్యక్తి ఫారమ్-7ను గరిష్టంగా 10 సార్లు మాత్రమే దాఖలు చేసేందుకు అనుమతినిస్తూ కొత్త పరిమితిని విధించింది. ఫారమ్-6 ప్రక్రియలో మా ర్పులు చేసిన అనంతరం ఎన్నికల కమిషన్ ఈ ఫారమ్-7 విషయంలో కూడా ఈ పెద్ద మార్పును తీసుకువచ్చింది. సాధారణంగా ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేయడానికి లేదా అప్పటికే ఉన్న పేరును తొలగించాలని కోరడానికి ఈ ఫారమ్-7నుఉపయోగిస్తారు. ఈ ఫారమ్ ఆధారంగా బూత్ లెవల్ ఆఫీసర్ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆ పేరును జాబితా నుంచి తొలగించాలా వద్దా లేదాకొత్తగా చేర్చాలా అనేదానిపై అంతిమ నిర్ణయం తీసుకుంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో కొందరు వ్యక్తులు పెద్ద ఎత్తున ఈ అప్లికేషన్లను సమర్పిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ముఖ్యంగా బళ్లారి నియోజకవర్గంలో



ఒకే బీజేపీ కార్యకర్త ఫారమ్-7కింద ఏకంగా 7,561 దర ఖాస్తులను సమర్పించడం తీవ్ర కలకలం రేపింది. అడ్డుకట్ట వేయడానికే ఇప్పుడు ఈ కొత్త నిబంధనను తెచ్చారు. ఇకపై ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానం ఏదైనా సరే, ఒక వ్యక్తిగత ఓటరు గరిష్టంగా 10 దరఖాస్తులు మాత్రమే సమర్పించడానికి అవకాశం ఉంటుంది.







బెల్లంపల్లి (డీకే చాటింపు)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని
శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు..

ఢిల్లీని పాకిస్థాన్‌కు అప్పగించారా..?
కేంద్రంపై నారాయణ తీవ్ర ఆగ్రహం
- తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపుపై హర్షం

హైదరాబాద్,అక్టోబర్,10:సీపీఐ సీనియర్ నేత నారాయణ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీలో పూర్తిస్థాయి లాక్‌డౌన్ విధించారని, ఇంతకీ ఢిల్లీని పాకిస్థాన్‌కు ఏమైనా అప్పగించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన వారిని అణచివేసేందుకు 50 వేల నుంచి 75 వేల మంది పోలీసు, ఇతర భద్రతా సిబ్బందిని మోహరించి సాధారణ జనజీవనాన్ని స్తంభింపజేయడం అన్యాయమని అన్నారు. కేంద్రం తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్రం పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైందని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలపై న్యాయ నిపుణులు, సుప్రీంకోర్టు కూడా స్పందిస్తున్నాయని గుర్తుచేశారు. ఇదే సమయంలో,తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ విజయం సాధించడంపై నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఎన్నికలను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా రాజకీయ పోటీగా మార్చిన కాంగ్రెస్ పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. అధికార అహంకారంతో కమ్యూనిస్టులను ఓడించాలని పిలుపునివ్వడం సరికాదన్నారు. ప్రజల ఉద్యమాలను అణచివేతతో ఆపలేరని, కేంద్రం తన తప్పులను సరిదిద్దుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు.



ఫ్లైదుబాయ్ ఘటనపై ఎఫ్ఐఆర్
నమోదు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ



ఫ్లైదుబాయ్‌విమానంలో జరిగిన ఉగ్రకుట్రపై శనివారం జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. యాంటీ-హైజాకింగ్‌చట్టం-2016, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) కింద కేసు నమోదు చేసినట్టు ఆ సంస్థ వెల్లడించింది. సెప్టెంబర్ 30న యూఏఈలోని దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్‌అవీవ్‌కు ప్రయాణిస్తున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేందుకు ఉగ్ర ప్రయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆసమయంలో ప్రధాన పైలట్ స్మిత్ మచ్చార్‌పై కో-పైలట్ అల్‌హమ్మామీ గొడ్డలితో దాడి చేశాడు. అయితే మచ్చార్ ప్రాణాలకు తెగించి ప్రయాణికులను రక్షించేందుకు ప్రయత్నించారు. ప్రయాణికుల్లో ఉన్న ఇద్దరు ఆఫ్-డ్యూటీ పైలట్ల సహాయంతో విమానాన్ని సురక్షితంగా సౌదీ అరెబియాలో ల్యాండ్ చేశారు. ఆ తరువాత హమ్మామీని సౌదీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కాగా ఈ ఘటనపై విచారణ జరపాలని జాతీయ దర్యాప్తు సంస్థను కేంద్రం ఆదేశించింది.


అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ
వనపర్తి జిల్లా , పెబ్బేరు.
సభకు విచ్చేయుచున్న రాష్ట్ర నాయకులకు
తేది : 11-10-2026 ఆదివారం రోజున
వేదిక : పెబ్బేరు సమీపంలోని బ్రహ్మంగారి గుడి
సమయం : ఉ॥ 11:00 గం॥లకు
గౌ॥శ్రీ॥ కొలే జగన్నాథం
రాష్ట్ర అధ్యక్షులు
శ్రీమతి కంసాల్లి అరుణ
వనపర్తి జిల్లా మహిళ అధ్యక్షురాలు
స్వాగతం
సుస్వాగతం
విశ్వబ్రహ్మణ సంఘం - పెబ్బేరు

వరంగల్ మహానగర ప్రజలకు చీకటి దినం

స్థానిక యువత ఉద్యోగ అవకాశాలకు దెబ్బ: ఎమ్మెల్యే నాయిని

డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు కాంగ్రెస్ ర్యాలీ.. కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం..





-హనుమకొండ. (డి కె చాటింపు) కాకతీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ మహానగరాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అశాస్త్రీయంగా విభజించి, జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేసిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరును వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. వరంగల్ జిల్లాల విభజనకు పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు హాజరయ్యారు. డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విభజించిన కేసీఆర్ నిర్ణయానికి నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు నల్లజెండాలు, నిరసన నినాదాలతో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జిల్లాల విభజనకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, చారిత్రక నేపథ్యం, భౌగోళిక స్వరూపం, ప్రజల అవసరాలు, యువత భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వరంగల్‌ను విభజించడాన్నే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాను అశాస్త్రీయంగా విభజించడం వల్ల ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యత దెబ్బతినడంతో పాటు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు, స్థానికత ఆధారంగా లభించాల్సిన ప్రయోజనాల విషయంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే ఈ అన్యాయాన్ని పలుమార్లు ప్రశ్నించామని, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వరంగల్ అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగించిందని విమర్శించారు. కాకతీయుల పాలనా వైభవానికి, తెలంగాణ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిన వరంగల్ కోట, వేయి స్తంభాల దేవాలయం, చారిత్రక కట్టడాలు ఉన్న ఈ ప్రాంతాన్ని పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ లెక్కలకే ప్రాధాన్యమిస్తూ విభజించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరంగల్‌కు ఉన్న చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా ప్రాధాన్యతను కాపాడాల్సిన పాలకులే ఆ వారసత్వాన్ని విస్మరించారని మండిపడ్డారు. వరంగల్ నుంచి మొదలయ్యే ప్రజా ఉద్యమాలు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తాయనే భయంతోనే ఈ ప్రాంత రాజకీయ ఐక్యతను దెబ్బతీసేలా జిల్లాల విభజనకు పాల్పడ్డారనే విమర్శను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ముందుకు తెచ్చారు. సిద్ధిపేటకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో వరంగల్ అభివృద్ధిని విస్మరించారని, ఈ ప్రాంతానికి రావాల్సిన ప్రాధాన్యతను, అవకాశాలను దూరం చేశారని ఆరోపించారు. జిల్లా విభజనతో పరిపాలనా వ్యవస్థలో ఏర్పడిన అసంబద్ధతలు, చారిత్రక గుర్తింపుకు జరిగిన నష్టం ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదన్నారు. వరంగల్ జిల్లా విభజన జరిగి పదేళ్లు పూర్తయిన ఈ రోజును జిల్లా ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన రోజుగా అభివర్ణించారు. గతంలో తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు వరంగల్‌కు జరిగిన అన్యాయాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జిల్లాల విభజనను గొప్ప విజయంగా చిత్రీకరించుకోవడం కాదని, ఆ నిర్ణయం వల్ల వరంగల్ ప్రాంతానికి జరిగిన నష్టంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తోందని నాయిని పేర్కొన్నారు. మరోవైపు, గత ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నలు ఎదురైనప్పుడు వాటికి సమాధానం చెప్పకుండా సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా దుష్ప్రచారానికి పాల్పడటం రాజకీయ బాధ్యతారాహిత్యమని విమర్శించారు. వరంగల్ ప్రజల ప్రయోజనాల కంటే స్వార్థ రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిన నాయకులను జిల్లా ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వరంగల్ చరిత్రను, ఆత్మగౌరవాన్ని, యువత భవిష్యత్తును రాజకీయ ప్రయోజనాలకు బలి చేసిన నిర్ణయాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. వరంగల్‌కు జరిగిన అన్యాయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, ఈ ప్రాంత హక్కులు, అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగించడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తోందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య గారు,డీసీసీ అధ్యక్షుడు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు , కుడా చైర్మన్ శ్రీమతి గుండు సుధారాణి గారు,లైబ్రరీ చైర్మన్ శ్రీ అజీజ్ ఖాన్ గారు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు,జిల్లా కమిటీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బధిరుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకొని ,వారికి అండగా నిలవాలి పోలీస్ కమీషనర్



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 10(డీకే చాటింపు): నగరంలోని గ్రేసి స్వచంద సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న బదురుల పాఠశాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించారు. బధిర విద్యార్థులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు , ఇబ్బందులు , వాటి పరిష్కారంలో పోలీసుల పాత్రపై పోలీసు సిబ్బందికి అవగాహనకల్పించారు.సమాజంలో బధిర విద్యార్థులు వివిధ సందర్భాల్లో ఎదుర్కొనే ఇబ్బందులను పోలీసులు సున్నితంగా అర్థం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ముఖ్యంగా బధిరులు తమ సమస్యలను సాధారణంగా మాట్లాడి తెలియజేయలేని పరిస్థితుల్లో , వారితో ఎలా సంభాషించాలి , వారి ఇబ్బందులను ఎలా తెలుసుకోవాలి , ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో ఎలా సామరస్యంగా , గౌరవప్రదంగా వ్యవహరించాలి అనే అంశాలపై పోలీసు సిబ్బందికి వివరించారు. బధిర విద్యార్థులు లేదా దివ్యాంగులు ఏదైనా సమస్యతో పోలీసులను ఆశ్రయించినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా , వారి పరిస్థితిని అర్థం చేసుకొని , అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. అవసరమైన చోట సంజ్ఞా భాష తెలిసిన వ్యక్తుల సహాయం తీసుకొని , బాధితులు తమ సమస్య లను స్వేచ్ఛగా తెలియజేసేలా అనుకూలమైన వాతావర ణాన్ని కల్పించాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజలందరికీ సమానంగా సేవలందించే వ్యవస్థగా ఉండాలని , ముఖ్యంగా దివ్యాంగుల పట్ల మరింత సానుభూతి , సహనం , మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. అనంతరం బధిర విద్యార్థులకు పుస్తకాలు , నోట్‌బుక్స్ , దుస్తులను పోలీస్ కమిషనర్ అందజేశారు. విద్యార్థులతో ఆత్మీయంగా మెలుగుతూ , వారికి భోజనం స్వయంగా వడ్డించి వారితో కలిసి సమయం గడిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మీయత , భద్రతాభావం పెంపొందించడంతో పాటు , దివ్యాంగుల సమస్యల పట్ల పోలీసు సిబ్బందిలో అవగాహన పెంపొందించ డమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు. అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్ నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ సిసిఆర్ వి ఏ సి పి గురు నాయుడు సిఐలు ఎస్ఐలు మరియు గ్రేసీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఆర్ శోభారాణి, సెక్రెటరీ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

తపస్ ఆధ్వర్యంలో విద్యా విజ్ఞాన యాత్ర

-45 మంది ఉపాధ్యాయ బృందం విద్యా విజ్ఞాన యాత్రలో... - మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఢిల్లీ,ఉత్తప్రదేశ్ రాష్ట్రాల్లో...



నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 45 మంది ఉపాధ్యాయ బృందం విద్యా విజ్ఞాన యాత్రకు శుక్రవారం రాత్రి బయలుదేరింది. మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఢిల్లీ, ఉత్తప్రదేశ్ రాష్ట్రాల్లో సాగే ఈ యాత్ర 10 రోజుల పాటు జరుగుతుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్ తెలిపారు. పార్లమెంట్ రాష్ట్రపతి భవనాలు,కోటలు అనకట్టలు,పుణ్యక్షేత్రాలు, గుహలు,చారిత్రక ప్రదేశాలు, సరస్సులు సందర్శించనున్నట్లు తెలిపారు.ఈ యాత్రలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ గుంపు బాల్ రాజ్,యాత్ర నిర్వహణ బాధ్యులు రవికుమార్,కుర్మయ్య, నర్సింగప్ప,రాజు,రాఘవేంద్ర, కృష్ణ,అనంతయ్య,రాకేష్, అంజయ్య,చిన్న నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధిస్తాం

18 కాలనీల ప్రజల ఐక్యతే శాశ్వత పరిష్కారానికి మార్గం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పృథ్వీ చౌదరి



ఎల్బీనగర్, (డీకే చాటింపు) ఆటోనగర్ డంపింగ్ యార్డ్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు , ఇంచార్జి మధుయాస్కీ గార దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం సాధిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పృథ్వీ చౌదరి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా 18 కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డ్ సమస్యకు తాత్కాలిక పనులతో కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం 18 కాలనీల ప్రజలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, పట్టణాభివృద్ధి శాఖ (ఖఢణ), శానిటేషన్ విభాగం (ూఔ), +నవీజ, పారిశ్రామిక శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, ఇండోర్ డంపింగ్ పనులను తక్షణమే వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం కొనసాగితే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మన్‌సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సురేష్ యాదవ్, బాలకృష్ణ, ధర్మి, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న హోటల్ యూనియన్ అధ్యక్షుడు రేగుంట రాజలింగు...



బెల్లంపల్లి(డీకే చాటింపు)కొన్ని రోజుల క్రితం రైల్వే ట్రాక్‌పై రైలు కింద పడి మృతి చెందిన కన్నాల బస్తీకి చెందిన యువతి బండి అక్షయ కుటుంబానికి బెల్లంపల్లి హోటల్ యూనియన్ అధ్యక్షుడు రేగుంట రాజలింగు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అక్షయ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆమె తల్లికి అండగా నిలిచి, తన వంతు సహాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ సమాచారాన్ని తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్ రాజలింగు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన వారు , హోటల్ యూనియన్ తరఫున ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్, శంకర్, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయిలో బతుకమ్మ వేడుకలకు మాజీ ఎమ్మెల్యేలు

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 10 (డీకే చాటింపు): దుబాయ్‌లో తెలంగాణ ఎన్నారైలు నిర్వహించే బతుకమ్మ పండుగకు నిజామాబాద్ నుండి మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ టిఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ గుప్తలు ఎన్నారైల ఆహ్వానం మేరకు వెళ్లారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొనేందుకు విచ్చేసిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల , బాజిరెడ్డి గోవర్ధన్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బిఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ గుప్తల కు దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో వీరందరికీ దుబాయ్‌లోని ప్రవాస తెలంగాణ వాసులు ఘనంగా స్వాగతం పలికారు.



మన సంస్కృతి, సంప్రదాయలను కాపాడుకుందాం

-శ్రీ సాయి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణ...-కల్చరల్ ఫెస్ట్,బతుకమ్మ ఫెస్ట్...







నారాయణపేట,(డీకే చాటింపు):

నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కో- ఆపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం కల్చరల్ ఫెస్ట్, బతుకమ్మ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు, పాటలు,బతుకమ్మ సంప్రదాయ పాటలతో పాటు వివిధ కళా ప్రదర్శనలు ఇచ్చి వేడుకను రంగరంగులుగా మార్చారు.బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపక బృందం సభ్యులురఘు పతి రెడ్డి,రవి బాబు, కృష్ణయ్య,బాలు రాజు, వెంకట్ రెడ్డి,రాజశేఖర్, రాయుడు,చంద్రశేఖర్,ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ప్రిన్సిపాల్ రామకృష్ణ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పరిరక్షణపై విద్యార్థులకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగినందుకు కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు అందరికీ అభినందనలు తెలియజేశారు



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం,అక్టోబర్,11, 2026

తెలుగు రాష్ట్రాలకు పంగనామాలు..!

'అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు.. నట్టేట్లో ముంచేశాడే గంగరాజు' అన్న నానుడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌ను చూసిన తెలుగు ప్రజల మనస్థితిని అచ్చుగుద్దినట్లుగా ప్రతిబింబిస్తోంది. ఆశలు, హామీలు, మాటల మాయాజాలం మధ్య చివరికి చేతిలో మిగిలిందేమిటంటే.. నిర్లక్ష్యం, వివక్ష, ప్రాంతీయ అన్యాయం. రూ.45.48 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో దేశ అభివృద్ధి పేరుతో రంగరించిన గణాంకాల మధ్య, రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలు మాత్రం పూర్తిగా అదృశ్యం అయ్యాయి.. ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న రాజకీయ వైఖరికి స్పష్టమైన ప్రతిబింబం. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకారం లభించలేదు.అలాగే 10,000 కోట్ల బయోఫార్మా శక్తి పథకంలో, జీనోమ్ వ్యాలీ వంటి బలమైన బయోఫార్మా వ్యవస్థ, టీకా తయారీలో తెలంగాణ కీలక పాత్ర ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవకాశం కల్పించలేదు.. ఇక ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, కెమికల్ పార్కులు, స్పోర్ట్స్ గూడ్స్ తయారీ, ఆరెంజ్ ఎకానమీ, మెడికల్ వాల్యూ హబ్స్, అంతర్గత జల మార్గాలు, సెమీకండక్టర్‌ల అభివృద్ధి వంటి రంగాల్లో కూడా తెలంగాణను పక్కన పెట్టారు.. సింగరేణి బొగ్గు ప్రాంతంలో అరుదైన ఖనిజాల ఆనవాళ్లు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ ప్రాజెక్టుల్లో సైతం రాష్ట్రానికి చోటు కల్పించలేదు.. అభివృద్ధి కార్యక్రమాల కోసం 4% ఆర్థిక లోటు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించగా, తెలంగాణకు మాత్రం 4.3% లోటు కొనసాగించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ, రాజకీయాలకు అతీతంగా తెలంగాణకు చెందిన ఎంపీలందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఇక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ లేవు.. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరంకు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాస్తే దాన్ని సవరించు కోలేదు.. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, 960 ఓచి దాదాపుగా పూర్తయిన పవర్ ప్రాజెక్టు నడవాలంటే అవసరం, పునరావాసం పూర్తి ప్యాకేజీకి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. ఇక అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని నగరాల అభివృద్ధి పథకంలో భాగమే ?1,128.91 కోట్లు.. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం ?432.09 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు ?800 కోట్లు. రోడ్లు, వంతెనలు అభివృద్ధికి ?350 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి ?155.32 కోట్లు సెవరేజ్ వర్క్స్‌కు) ప్రత్యేక గ్రాంట్‌తో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. దీనిపై గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయకుడు కూడా కనపడటం లేదు. అలాగే పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు.. విభజన హామీల ప్రకారం పారిశ్రామిక ప్రోత్సాహకాలు, నిధులు దక్కకపోగా, 15 లక్షల మంది యువత పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశాలను గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారు, ఏపీలో పక్షుల పరిశీలన (బర్డ్ వాచింగ్) వంటి పనులు చూసుకోమంటున్నారు. డేటా సెంటర్ టాక్స్ హాలిడే పేర 2047 వరకూ ఆదానికి కట్టబెట్టారు. (విశాఖ/అనకాపల్లి ?22,002 కోట్ల ప్రాజెక్ట్)కు డైరెక్ట్ లాభం15% సేఫ్-హార్బర్ రేట్ ద్వారా రైడెన్ ఇన్ఫోటెక్‌కు చేకూరనుంది. గంగవరం పోర్ట్, సాగర్‌మాలా ఎక్స్‌పాన్షన్‌లో ఉత్తర తీర పోర్టులకు ప్రాధాన్యత. రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులకు ప్రత్యేక ఉపయోగం కల్పించారు. నక్కపల్లి పోర్టు గుజరాతి వ్యాపారి మిట్టల్ (మెటల్స్/)గ్ ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్సెంటివ్స్, రేవు అనుబంధంగా స్టీల్ మెటల్ ఎగుమతులకు లాభం చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించారు.. రేర్ ఎర్త్ మినరల్స్ (4 రాష్ట్రాలకు ?8,200 కోట్లు) ఆంధ్రాలో ఆదాని గ్రూప్ (శ్రీకాకుళం)- బీచ్ సాండ్ మినరల్స్ (గార్నెట్, మోనాజైట్) మైనింగ్ అదానీ ఉ స్పైస్‌న్ఫ్రా జేవీ ద్వారా కార్యకలాపాలు.. ఇంతకుముందు తెలుగు వారి చేతిలో ఉండేది. ఇప్పుడు దీనిని ఆపేశారు. రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రసక్తి లేదు.. అయితే ముంబై నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వేసే హై స్పీడ్ రైల్వే నెట్వర్క్‌లో ఆంధ్రప్రదేశ్ కూడా మధ్యలో ఉంది కాబట్టి బడ్జెట్ కేటాయింపుల్లో ఉంది. ఇక బుల్లెట్ ట్రైన్, ముంబై-అహ్మదాబాద్, ఢిల్లీ-వారణాసి, చెన్నై-మైసూరు మాత్రమే ప్రస్తావించారు..వారి సొంత రాష్ట్రాలకు 15 వేల కోట్ల రూపాయలు పైగా పెంచారు..

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి:
సెల్: 9603754136 - 7386287837

ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన- సమాచార హక్కు

గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

డీకే చాటింపు ప్రతినిధి, (హైదరాబాద్):సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది మన ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన వంటిదని, పారదర్శకత, జవాబుదారీతనం, పాలనలో ప్రజల భాగస్వామ్యానికి బలమైన పునాది అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.ఈనెల 5 నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు వారోత్సవాలు 2026లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాచార హక్కు చట్టం, 2005 అమలులోకి వచ్చి 21 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలంటే పాలన పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాలని గవర్నర్ పేర్కొన్నారు.2005లో అమలులోకి వచ్చిన చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య పౌరులు పాలనా వ్యవస్థను ప్రశ్నించి, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని నేరుగా కోరే అధికారం పొందారని తెలిపారు. సమాచార హక్కు కింద దాఖలయ్యే ప్రతి దరఖాస్తు కేవలం ఒక కాగితం లేదా దరఖాస్తు మాత్రమే కాదని, దాని వెనుక ఒక సమస్య, హక్కుల కోసం విన్నపం లేదా న్యాయం కోసం చేసే ప్రయత్నం ఉంటుందని గవర్నర్ పేర్కొన్నారు.ఈ చట్టం విజయాన్ని కేవలం దరఖాస్తులు, అప్పీళ్ల పరిష్కార సంఖ్యతోనే కాకుండా, పరిపాలనా విధానాల్లో తీసుకువచ్చే శాశ్వతమైన, పారదర్శకమైన మార్పులతో అంచనా వేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) కింద ముందస్తు సమాచార వెల్లడి అత్యంత కీలకమని, అది ఈ చట్టానికి ఆత్మ వంటిదని గవర్నర్ అభివర్ణించారు. ప్రభుత్వ పథకాలు, విధానాలు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, నిరంతరం ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా అవసరమైన సమాచారం కోసం ప్రజలు సమాచార హక్కు దరఖాస్తులు దాఖలు చేయాల్సిన అవసరం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. తెలంగాణ వంటి వైవిధ్యభరితమైన రాష్ట్రంలో సమాచారాన్ని తెలుగుతో పాటు ప్రజలకు అర్థమయ్యే ఇతర భాషల్లోనూ అందుబాటులో ఉంచాలని గవర్నర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళలు, దివ్యాంగులు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమాచార హక్కు చేరేలా చూడటం అందరి సమష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డేటా విశ్లేషణ, డిజిటల్ రికార్డుల నిర్వహణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా, సమ్మిళిత పద్ధతిలో వినియోగించడం ద్వారా సమాచార వ్యవస్థలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చని గవర్నర్ పేర్కొన్నారు.ప్రజా సమాచార అధికారులు ప్రథమ అప్పీళ్ల అధికారులు ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిగణించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిర్ణీత గడువులోగా స్పష్టమైన, సముచిత కారణాలతో కూడిన సమాధానాలను నిష్పక్షపాతంగా, సున్నితత్వంతో అందించడం అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. అదే సమయంలో పరిపాలనా పారదర్శకతకు, పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కులకు మధ్య సమతుల్యతను పాటించాలని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సరైన మార్గదర్శకత్వం అందించడం, సుపరిపాలనను బలోపేతం చేయడం కోసం తెలంగాణ సమాచార కమిషన్ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. ప్రతి పౌరుడు తన హక్కులను పూర్తి విశ్వాసంతో కోరగలిగేలా, ప్రతి ప్రభుత్వ సంస్థ బాధ్యతాయుతంగా, సున్నితత్వంతో విధులు నిర్వర్తించేలా పారదర్శకమైన, సాధికార తెలంగాణ నిర్మాణానికి అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సమాచార వెల్లడి, ప్రతి సకాలపు సమాధానం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ తెలంగాణ సమాచార కమిషన్ రూపొందించిన 'సమాచార దర్పణం' వార్తాపత్రికను ఆవిష్కరించారు. అనంతరం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ సమాచార హక్కు ప్రతిజ్ఞ చేయించారు. సమాచార హక్కు చట్టం అమలులో విశేష కృషి చేసిన అధికారులు, విభాగాలకు గవర్నర్ అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు.ఉత్తమ స్వచ్ఛంద సమాచార వెల్లడి విభాగంలో నల్గొండ కలెక్టర్ చంద్రశేఖర్, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, టీజీ జెన్‌కో సీఎండీ హరీష్ అవార్డులు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన శాఖాధిపతి విభాగంలో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అవార్డు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన సచివాలయ శాఖ విభాగంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అవార్డు అందుకున్నారు. ఉత్తమ ప్రజా సమాచార అధికారి విభాగంలో ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారి రామమూర్తి, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ నసీర్, మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అవార్డులు అందుకున్నారు.ప్రత్యేక విభాగంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, రామగుండం తహసీల్దార్ రవీందర్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కేవలం 15 నెలల్లో 30 వేల కేసులకు గాను 21 వేల కేసులను కమిషన్ పరిష్కరించిందని తెలిపారు. 24 శాఖల్లో పెండెన్సీని దాదాపు సున్నా స్థాయికి తీసుకువచ్చామని, ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆడిట్ ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొన్నారు. 2014 నుంచి 2023 వరకు పదేళ్ల వార్షిక నివేదికలను డిజిటల్ సాఫ్ట్ కాపీల రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నివేదికల సమస్యను పరిష్కరించామని తెలిపారు. 2024, 2025 సంవత్సరాల నివేదికలను తదుపరి ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా కమిషన్ నూతన లోగో ఆవిష్కరణ, 'సమాచార దర్పణం' వార్తాపత్రిక ప్రారంభం, హైబ్రిడ్ విధానంలో వర్చువల్ విచారణల నిర్వహణ వంటి చర్యలతో సంస్థాగత ఆధునికీకరణకు ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు.తక్షణ సమాచారాన్ని ఆశించే నేటి యువత, ముఖ్యంగా జెన్-జెడ్ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ విభాగాలు సమాచారాన్ని ముందుగానే ప్రజలకు అందించాలని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం తప్పని సరిగా చేపట్టాల్సిన స్వచ్ఛంద సమాచార వెల్లడి, సమర్థవంతంగా పనిచేసే ఆన్‌లైన్ సమాచార హక్కు పోర్టల్ ద్వారా ప్రజలకు సమాచారం సులభంగా అందుబాటులోకి రావాలని సూచించారు.

ముఖ్యంగా రెవెన్యూ, మున్సిపల్ పరిపాలన వంటి అధిక భారంతో పనిచేసే శాఖల్లో అనవసర వ్యాజ్యాలను తగ్గించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళల సమాచార హక్కు వినియోగంలో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వినయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్‌హర్ మహేశ్ దత్ ఎక్కా, రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, వైష్ణవి మెర్ల, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ శాఖలకు చెందిన ప్రజా సమాచార అధికారులు, ప్రథమ అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



"సర్" పై బీఆర్ఎస్ మౌనమెందుకు...?

పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్

డీకే చాటింపు ప్రతినిధి, (హైదరాబాద్):సర్ ప్రక్రియ మీద దేశ వ్యాప్తంగా బిజెపి ,మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డు ఎక్కాయని,మోడీ, అమిత్ షా రాజకీయ తీరుపై పోరాటం చేస్తుంటే తెలంగాణ లో బీఆర్ఎస్ ఎందుకు మౌనంగా ఉందని పి సీ సీ చీఫ్ బొమ్మ మహ్రష్ కుమార్ గౌడ్ నిలదీసారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే కేసీఆర్ ,కేటిఆర్,హరీష్ రావు,మాట్లాడిన పాపాన పోలేదు.నిరసన కార్యక్రమం చేయలేదు.బీజేపీ తో బీఆర్ఎస్ లో లోపాయికారి ఒప్పందం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.బీఆర్ఎస్ పార్టీ ఉలుకు, పలుకు లేదు.బీజేపీ కి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ పార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని భయం.కాళేశ్వరం లో సీబీఐ అరెస్టు చేస్తదేమో అని భయం.ముషీరాబాద్ లో ప్రింటెడ్ పామ్ మీద సంతకం పెడుతున్నారు.సర్ లో దళితుల, మైనారిటీ, గిరిజనుల ఓట్లు తొలగిస్తున్నారు.వెస్ట్ బెంగాల్ లో రోహింగ్య ల పేరుతో మమత బెనర్జీ గెలవ కుండా, బీహార్ లో ఆర్జేడీ గెలవకుండా ఆపారని మహేష్ ఆరోపించారు. వయసు తో నిమిత్తం లేకుండా ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పోరాటం చేస్తున్నారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటిఆర్ కు ఫైవ్ స్టార్ హోటల్స్ ఉన్నాయిఇన్ని వేల కోట్ల ఆస్తులు ఏక్కడివి అని ప్రజలు అడుగుతున్నారు. బండారం బయట పడుతుందని బిఆర్ఎస్ నాయకులు సర్ పై మాట్లాడట్లేదన్నారు.జ్ఞానేశ్వర్ కుమార్ ను తొలగించే వరకు నిరసన ర్యాలీలు ఉంటాయి.రాహుల్ గాంధీ ప్రధాని కావాలనుకుంటే 2009 లో అయ్యే వాడని,శాశ్వతంగా అధికారంలో ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ను తొలగించారని ఆయన అభిప్రాయపడ్డారు. జ్ఞానేశ్వర్ కుమార్ లాంటి తొత్తులను సీఈసీ గా పెట్టుకుందని,36వేల బిలోఓ పామ్స్ ఇస్తే స్టేట్ సీఈసీ తప్పిదం వలన తక్కువ చూపించారని,తప్పు జరిగిందని స్టేట్ సీఈసీ ఒప్పుకున్నారని మహేష్ కుమార్ వివరించారు.



సూపర్వైజర్ వేధింపులు నిరసన తెలిపిన కార్మికులు

- మున్సిపల్ కార్మికులపై సూపర్ వైజర్ వేధింపులపై పలు మార్లు అధికారులకు ఫీర్యాదు చేసిన కార్మికులు - సూపర్ వైజర్ గా శ్రీనివాస్ ఉంటే విధులకు వెళ్లమని చెప్పిన కార్మికులు- మున్సిపల్ కమీషనర్ హామీతో విధులకు వెళ్లిన కార్మికులు



క్యాతన్ పల్లి (డీకే చాటింపు):మున్సిపాలిటీ శనివారం కార్మికులు విధులను బహిష్కరించి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సాంబారి వెంకటస్వామి, కాసార్ల రాజలింగు సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శులు మాట్లాడుతూ... మున్సిపాలిటీలో వార్డులలో కార్మికులతో పని చేయించాడానికి సూపర్వైజర్ శ్రీనివాస్ అనే వ్యక్తిని అధికారులు నియమించడం జరిగింది. కార్మికుల పట్ల సూపర్ వైజర్ అసభ్యపదజాలతో తిడుతున్నాడని, అజామహేష్ చేస్తున్నారని కార్మికులతో కలిసి సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో కమీషనర్, చైర్ పర్సన్ కు వినతి పత్రం కూడా ఇచ్చినాము. అయినా పాలకవర్గం, కమిషనర్ ఈ సమస్యను పక్కకు పెట్టడం జరిగింది. అదే సమస్య మీద శ్రీనివాస్ ను సూపర్వైజర్ ను పక్కకు పెట్టి వేరే సూపర్వైజర్ను నియమించాలని కార్మికులు విధులకు వెళ్లకుండా ఉన్నారు. కమిషనర్ మురళీకృష్ణ మున్సిపాలిటీ కార్యాలయంకు వచ్చి విధులకు వెళ్లకుండా ఉన్న కార్మికులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు తమ విధులకు హాజరవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా సిఐటియు కార్యదర్శి రంజిత్ కుమార్, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు మహేందర్,రమేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు



మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్



ఆర్మూర్ విలేకరి అక్టోబర్ 10 (డీకే చాటింపు) ఆర్మూర్ పట్టణంలో ఒక ఆటో డ్రైవర్ మానవత్వాన్ని చాటుకున్న వయనం శుక్రవారం చోటుచేసుకుంది. ఆర్మూర్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలియజేసిన వివరాలు ప్రకారం తెలియజేసిన వివరాల ప్రకారం మామిడిపల్లి చౌరస్తా నుండి చెన్నై షాపింగ్ మాల్ కు ఆటోలో బయలుదేరి ఆటో లోనే రూపాయల బ్యాగును మేతరి సంధ్య వెంకటేశులు బ్యాగును మర్చిపోయారు. కాగా ఇట్టి బ్యాగును ఆటో డ్రైవర్ దురాశకు పోకుండా మానవత్వంతో అట్టి బ్యాగును పోలీస్ స్టేషన్లో అప్పగించాడు తక్షణమే ఆర్మూర్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి విచారణ జరిపి బాధితులకు ఆ విలువైన బ్యాగును అప్పగించారు బాధితులు పోలీసులకు మరియు ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



బెల్లంపల్లి (డీకే చాటింపు)ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సేవా అంకితభావం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలో సేవ సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వినర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ ఆధ్వరంలో బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి,హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల సేమియా సికిల్ సెల్స్ రజితో బాధపడుతున్న వారి కోసం సొసైటీ వారి సహకారంతో అన్ని దానాలో కంటే గొప్పదనమైన రక్తదానం కార్యక్రమాన్ని మోదీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో బిజెపి నాయకులు అందరూ సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రక్తదానం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వర్లు, మహిళా మార్చ నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ నల్లుల సంగీత, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్ కుమార్, వైద్య శ్రీధర్, పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి,మరియు మండలాల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ గజెల్లి రాజ్ కుమార్, మంగలి శేఖర్, కొంక సత్యనారాయణ, సీనియర్ నాయకులు పులుగం తిరుపతి, మద్దెర్ల శ్రీనివాస్, మరియు మండలాల నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు



పదవిలో ఉంటే ఒక లెక్క.. పదవిలో లేకుంటే మరో లెక్కనా..!?

-ఇదండీ తాజా మాజీ నేత వ్యవహారం... -గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్న పత్తి రైతులు... -వారికి న్యాయం చేసేందుకు ముందుకు రాని సదరు నేత... -ఈ విధమైన నేతకు మరోసారి సింహాసనమా...!? - పదవులు ఉంటేనే ప్రజల్లోకి నేతలకు సింహాసనం ఎలా..!? "డీకే చాటింపు ప్రత్యేక కథనం..."









నారాయణపేట,(డీకే చాటింపు): అధికార పార్టీ నేతలకు పదవులు కావాలి..!ఆ పదవుల ద్వారా అధికారం ధర్పం ప్రదర్శించవచ్చు..! ప్రజల ముంగిట్లోకి వెళ్ళవచ్చు..!ఒకవేళ పదవిలో లేకపోతే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎందుకు ముందుకు రారన్నది ప్రధాన ప్రశ్న..!? అధికారంతో అన్ని చెలాయించవచ్చు.రాచ మర్యాదలు..ఆపై ప్రోటోకాల్ ను కూడా పొందవచ్చు..!ఒకవేళ పదవి లేకపోతే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సదరు నేతలు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రధాన ప్రశ్న..!? ఈ విషయాన్ని పరిశీలిస్తే.. నేతలు తమ పదవుల కోసం పాకులాడుతారు తప్ప ప్రజల కోసం కాదనేది నగ్న సత్యం..!తాజా మాజీ నేత వ్యవహారమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.!

వివరాల్లోకి వెళ్తే..

అసలే వర్షాభావ పరిస్థితులు..ఆపై ఆశించిన స్థాయిలో పంట దిగుబడులు లేక రైతులు తీవ్రంగా సతమతం..ఈసారి పత్తి పంట విత్తిన రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు.సరైన వర్షాలు కురియక పత్తి పంట ఏపుగా పెరగకపోవడం.పిందె దశలోనే పంటకు నష్టం వాటిల్లడం..తదితర కారణాల నేపథ్యంలో పత్తి పంట దిగుబడులు పూర్తిగా పడిపోయింది.మరికొన్ని చోట్ల అయితే పంట ఎండిపోయింది.చేతికొచ్చిన పంటతో కనీసం పెట్టుబడులైన వస్తే చాలు అనుకున్న రైతులకు తాజాగా మార్కెట్లో గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో పత్తికి ఉన్న ధర నారాయణపేట జిల్లాలో లేకపోవడంతో రైతులు పత్తి పంటకు గిట్టుబాటు ధరను పొందలేకపోయారు.దాంతో వచ్చిన ధరకు పత్తిని రైతులు విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమయంలో పత్తి రైతులకు వెన్నంటి ఉండవలసిన అధికార పార్టీ నేతలు అడ్రస్ లేకుండా పోయారు.!? దాంతో చాలామంది రైతులు పత్తి మిల్లుల యజమానులు నిర్ణయించిన ధరలకే పత్తిని విక్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు.

కర్ణాటకలో అధిక ధర

సీసీఐ ద్వారా ప్రభుత్వమే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే గిట్టుబాటు ధర పొందే వారమని రైతులు పేర్కొంటున్నారు.ప్రభుత్వం ప్రకటించిన పత్తి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,667ఉండగా, నారాయణపేట జిల్లాలోని కాటన్ మిల్లు యజమానులు రూ. 7,500 నుంచి రూ. 8,000 మధ్యలో మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. క్వింటాలుకు దాదాపు రూ. 1000 వరకు రైతులు నష్టపోతున్నారు.అదే పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పత్తికి రూ.9,600 వరకు ధర పలుకుతుంది.

వర్షాభావ పరిస్థితులతో...

వర్షాభావ పరిస్థితులతో చాలామంది రైతులకు కొద్దిపాటి పత్తి పంట చేతికి వచ్చింది.తమ పంటను సమీపంలోని పత్తి మిల్లుల్లో విక్రయిస్తున్నారు.ప్రధానంగా పత్తి మిల్లుల యజమానులు సిండికేట్ కావడంతో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.పత్తి రైతుల పరిస్థితిపై ఇటీవల నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ నారాయణపేట జిల్లా కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే పత్తి కొనుగోలుపై ఈనెల 9న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమీక్షించారు.

పత్తి రైతుల సమస్యపై తాజా మాజీ మౌనమేల..!?

పత్తి విక్రయంలో రైతులు నష్టపోతున్న విషయంపై మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ స్పందించారు.కానీ మార్కెట్ కమిటీ తాజా చైర్మన్ మాత్రం స్పందించకపోవడం విశేషం. తమ పదవి కాలం ముగిసిన తర్వాత ఈ మాజీ నేత రైతుల సమస్యలను పట్టించుకున్న దాఖలు శూన్యం.ఈ విషయాన్ని పరిశీలిస్తే..తాజా మాజీ చైర్మన్ కేవలం కుర్చీ కోసం వేచి ఉన్నారే తప్ప..రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తోటి రైతుగా తాజా మాజీ చైర్మన్ గా, అధికార పార్టీ నేతగా ముందుకు వెళ్లకపోవడం ఆయన పనితనానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఈ విధమైన నేతను మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఏ విధంగా కూర్చోబెట్టారని రైతులు ప్రశ్నిస్తున్నారు. పదవిలో ఉంటేనే రైతుల సమస్యలను ఆలకించి.. పదవిలో లేకపోవడంతో రైతుల సమస్యలను పట్టించుకోని సదరు నేతను తిరిగి ఆ పదవిలో మరోసారి కూర్చోబెడితే ఆ స్థానానికి ఉన్న విలువ తగ్గిపోతుందని పలువురు పేర్కొంటున్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా నేనున్నాను.అని నడిచే నేతకు విలువైనస్థానం కేటాయించాలని..అప్పుడేపనిచేసే వారు లభిస్తారని రైతులు అభిప్రాయపడుతున్నారు. స్వార్థం కోసం పనిచేసే నేతలను వీలైనంత మేరకు కట్టడి చేయాలని కోరుతున్నారు.పనిచేసే వాళ్ళని పక్కనపెట్టి పనిచేయని వాళ్ళను సింహాసనంపై కూర్చోబెడితే ఇక రైతుల సమస్యలను ఎవరు పట్టించుకుంటారనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మరోమారు ఆ పదవి కావాలని ఆ నేత ఆశించడంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకమవుతుంది.నేతలను సింహాసనంపై కూర్చోబెట్టి పార్టీకి,రైతులకు ఇబ్బంది కలిగించడం విమర్శలు వ్యక్తమవు తున్నాయి.ఈ అంశంపై అధినేత ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి. తాజా మాజీ నేత పదవి కాలం ముగిసిన తర్వాత రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏనాడు నడుం బిగించకపోవడంపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది.

కోసమేరుపు..

పదవి కాలం ముగిసిన తర్వాత నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు ముందుకెళ్లి అందరి చేత విమర్శలకు గురయ్యారు.డీకే చాటింపు దినపత్రికలో కథనం వచ్చిన తర్వాత వ్యవసాయ అధికారులు కంగుతిన్నారు. తాము పదవిలో లేమని ప్రోటోకాల్ పద్ధతిలో అక్కడికి రావడం కుదరదని తెలియజేయవలసిన సదరు మాజీ నేత అవి ఏవి పట్టించుకోకుండా ఆ కార్యక్రమంలో పాల్గొని విమర్శలను మూటగట్టుకున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న వ్యవసాయ అధికారులు తలదించుకోవాల్సి వచ్చింది. ఆయన వదవీకాలంలోనే ఉన్నారనే భావనతో ఆ కార్యక్రమానికి ఆహ్వానించామని,పదవి కాలం ముగిసిన విషయం తమ కూడా తెలియదని వ్యవసాయ అధికారులు వెల్లడించారు.ఇదే కార్యక్రమానికి మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.కాంత కుమార్ పాల్గొన్న వ్యవసాయ అధికారులు ఆయనను కాదని మాజీ నేతకు ప్రోటోకాల్ హోదాలో కార్యక్రమాన్ని ప్రారంభించడం..సదరు మాజీ నేత ఫోటోలకు ఫోజులిచ్చి అందరి చేత అబ్బాసు పాలయ్యారు.ఈ విషయాన్ని పరిశీలిస్తే సదరు నేతకు పదివిపై ఉన్న వ్యామోహం రైతుల సమస్యలపై ఎందుకు లేదని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. హవ్వ..ఈ విధమైన నేతకు ఆ పదవి ఏ విధంగా ఇచ్చారు..ఎందుకోసం ఇచ్చారు..ఈ విధమైన నేతలతో పార్టీకి నష్టమే తప్ప లాభం లేదని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.మరో ఆరు నెలల పాటు తమ పాలకవర్గం కొనసాగుతుందని తమ సన్నిహితుల ద్వారా చెప్పుకుంటున్న సదరు తాజా మాజీ వ్యవహారం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సర్వత్ర చర్చ కొనసాగుతుంది.మరో విశేషం ఏంటంటే..ఈ నేత పాలకవర్గం ప్రమాణస్వీకారం ఎంపిక ప్రభుత్వం నుంచి జీవో కాపీ రాకముందే ప్రమాణ స్వీకారం చేసి విమర్శలకు గురైన విషయం పాఠకులకు విధితమే.

దేవి నవరాత్రులకు సిద్ధమవుతున్న మండపాలు







నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 10 (డీకే చాటింపు):నిజామాబాద్ నగరంతో పాటు గ్రామ గ్రామాన దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్న దృష్ట్యా యువకులు మహిళలు నాయకులు తమ తమ ప్రాంతాలలో ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. దేవి నవరాత్రుల తో పాటు బతుకమ్మ పండుగ సంబరాలు కూడా మహిళలు ఉత్సాహంగా జరుపు తున్నారు. బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి శ్రీ విఠలేశ్వర మందిరంలో 25 వసంతాలు దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుటకు గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు యువకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఎల్లమ్మ గుడిలో శ్రీ రేణుకా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కు ముస్తాబు చేస్తున్నారు. రుద్రూర్ లో 25 వసంతాల దేవి నవరాత్రులు ఇందూరు కార్తీక్ యువకులు నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. చిక్కడపల్లిలో సర్పంచ్ రమేష్, మహేష్ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు. పోతంగల్, బీర్కూర్ తదితర గ్రామాల్లో కూడా మండపాలను యువకులు ఉత్సాహంగా పాల్గొంటూ ముస్తాబు చేస్తున్నారు. నిజాంబాద్ నగరంలోని 19 వ డివిజన్ కంటేశ్వర్, మూడవ డివిజన్ గంగస్థాన్2 , హమాలవాడి ,నాందేవాడ, దుబ్బ, రాజ రాజేంద్ర చౌరస్తా, శ్రీ లలితా మాతా మందిరం, వర్ని రోడ్డు నాగారం తదితర ప్రాంతాల్లో మండపాలు సిద్ధం చేశారు. నగరంలోని అమ్మవారి అలంకరణకు గాను మండపాల నిర్వాహకులకు స్థానిక ఎమ్మెల్యే ధన్ పాన్ సూర్యనారాయణ పట్టు చీరలు పంపిణీ చేశారు.

యువతను మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీ

పట్టభద్రుల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎన్నికల్లో గుణపాఠం చెప్పేలా బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పట్టభద్రులు సమన్వయంతో పనిచేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని శనివారం సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్‌లోని ఉన్నికృష్ణన్ పార్క్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక అవగాహన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు, ఓటు హక్కు ఆవశ్యకత, ఎన్నికల ప్రచారం వంటి అంశాలపై పార్టీ నేతలు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద్ మాట్లాడుతూ మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీలోని, డివిజన్‌లోని పరిచయం ఉన్న ప్రతిఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్‌గా నమోదు చేయించాలని సూచించారు. 'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలి. గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్‌గా నమోదు చేయించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలి. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికలెప్పుడు వస్తాయి, ఆయన్ని మళ్లీ ఎప్పుడు సీఎంని చేయాలి అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషిచేయాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ కుత్బుల్లాపూర్ నుంచి సాధించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, మాజీ కార్పొరేటర్లు సుజాత, రవికిరణ్, బాలాజీ, చందు, కో-ఆప్షన్ సభ్యుడు సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ, భిక్షపతి, చంద్రయ్య, ప్రదీప్, వైఎస్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హర్మూజ్‌లో చమురు రవాణాకు 'సీక్రెట్ మిషన్'.. ట్రంప్ వెల్లడి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రంగా మారాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. కానీ, ఈ జలమార్గం తమ నియంత్రణలోనే ఉందని అగ్రరాజ్యం చెబుతోంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్‌లో చమురు రవాణా కోసం తాము రహస్య ఆపరేషన్‌ను నిర్వహించినట్లు వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకెవరికీ తెలియని ఓ విషయం చెబుతాను. మేం సీక్రెట్ మిషన్ చేపట్టి హర్మూజ్ మీదుగా

లక్షలాది బ్యారెళ్ల చమురు తరలించాం. ఈ విషయాన్ని ఇరాన్ కూడా ఇప్పుడే తెలుసుకుంటుంది. ఒక్క రాత్రే 22 నౌకలను తరలించాం. చిమ్మచీకట్లో లైట్లు లేకుండా రాడార్లకు చిక్కకుండా వాటిని సురక్షితంగా పంపించాం" అని అమెరికా అధ్యక్షుడు వివరించారు.

మొబైల్ ఫోన్లను బాధితులకు అందించిన ఆర్మూర్ సిఐ



ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 10 (డీకే చాటింపు):ఆర్మూర్ పరిసర ప్రాంతాల్లో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న నలుగురు బాధితులకు మొబైల్ ఫోన్లను ఈరోజు రికవరీ చేసి అందజేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సీఐ కే చంద్రశేఖర్ రెడ్డి , మొబైల్ ఆఫ్ రేటర్ కానిస్టేబుల్ రాము ఆధ్వర్యంలో రికవరీ చేయడం జరిగిందని, మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు తప్పనిసరిగా వాటి వివరాలతో ఫిర్యాదు చేస్తే సి ఇ ఆర్ఐ పోర్టల్ ద్వారా కనుక్కోవచ్చని తెలిపారు.

వరల్డ్ వైబ్ వెబ్‌తో ప్రపంచమే కుగ్రామం!

ప్రపంచ మానవాళి అంతర్జాలంతో అనుసంధానం అయ్యింది. 1989లో కంప్యూటర్ శాస్త్రవేత్త టిమ్ బెర్నర్స్-లీ విప్లవాత్మకమైన "వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)"ను ప్రతిపాదించడం, ఆగష్టు 1991లో ప్రజలకు అందుబాటులోకి రావడం, 1993 నుంచి ఉచితంగా యాక్సెస్ చేయవచ్చని వెళ్లడించడం ఓ అద్భుత అంశం. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ రాకతో ప్రపంచం మన చేతి వేళ్ల దరికి చేరింది. అపారమైన జ్ఞానం మన ముంగిట నిలిచింది. కేవలం ఒక్క క్లిక్‌తో కావలసిన సమాచారం మన కళ్ల ముందు ప్రత్యక్షం అవుతున్నది. మానవాళిని అనుసంధానించే ఇంటర్నెట్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పోషిస్తున్న పాత్ర అనన్యసామాన్యం. సోషల్ మీడియా వేదికలు, సమాచార సేకరణ, నైపుణ్య వికాసం, వినోద పరిశ్రమ, ఈ-వ్యాపారాలు, హైపర్ టెక్స్ట్, గ్రాఫిక్స్, ఆడియో వీడియో, మల్టీ మీడియా, ఆన్‌లైన్ అద్భుతాలు లాంటి ప్రయోజనాలు సుసాధ్యం కావడానికి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పాత్ర అద్వితీయం. ప్రపంచ వెబ్ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "ఎనర్జీ-అవేర్ వెబ్ అండ్ ఏఐ సిస్టమ్స్ ఫర్ సస్టేనబులిటీ" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ!



హైదరాబాద్, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణచట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు. రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే.. హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ , గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయిఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు

విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

లండన్ కు సురేఖ!



వరంగల్ : మంత్రిగా చక్రం తిప్పాల్సిన కొండా సురేఖ సారీ చెప్పలేదని మంత్రి పదవి తీసేశారని తన ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అసలు సారీ చెప్పాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో మాత్రం చెప్పుకోవడం లేదు. రాజకీయ ఆశయాల కోసం కుమార్తె అతిగా ఆవేశపడటంతోనే సమస్యలు వచ్చాయి. కుమార్తెకు రాజకీయం నేర్పే ప్రయత్నం చేయకపోగా తాము కూడా ఆమె బాటలోనే వెళ్లారు. ఇప్పుడు అన్నీ కోల్పోయాక.. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉండాలనుకుంటున్నారు. సుస్మిత ప్రస్తుతం లండన్ వెళ్లిపోయారని తెలుస్తోంది. కొన్నాళ్ల పాటు అక్కడే ఉండాలనుకుంటున్నారు. తన వల్ల తల్లి మంత్రి పదవి పోయిందని ఆమె బాధపడుతున్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్యూలో కన్నీరు పెట్టుకున్నారు కూడా. ఈ అంశం వల్ల ఇంకా ఎక్కువ సమస్యలు రాకూడదని కొన్నాళ్లు ఆమె లండన్ వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.కార్యకర్తల్లో తమకు ఉన్న పట్టు నిరూపించుకోవడమే కొండా దంపతులకు ప్రస్తుతం పెద్ద టాస్క్. రాబోయే వరంగల్ మహానగర పాలక సంస్థ కార్పొరేషన్ ఎన్నికలను వీరు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దశాబ్దాలుగా తమ వెంట నడిచిన పాత కార్యకర్తలకు, నమ్మకస్తులైన అనుచరులకు కార్పొరేటర్ టికెట్లు ఇప్పించుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒకవేళ పార్టీ పరంగా కొన్ని స్థానాల్లో సమన్వయ లోపం వచ్చినా లేదా కాంగ్రెస్ టికెట్ దక్కకపోయినా, తమ మద్దతుదారులను స్వతంత్ర అభ్యర్థులుగానైనా బరిలోకి దించి గెలిపించుకోవాలని, తద్వారా వరంగల్ నగరంలో కొండా మార్క్ ఆధిపత్యాన్ని చాటాలని భావిస్తున్నారు.మంత్రి పదవి కోల్పోవడం కొండా సురేఖను మానసికంగా కుంగదీసినప్పటికీ, రాజకీయంగా వెనక్కి తగ్గే ఆలోచనలో కొండా దంపతులు లేరు.

కాంగ్రెస్ పార్టీ కన్నా.. తన. బలమే ఎక్కువ అని నిరూపించేలా వరంగల్ కార్పొరేషన్ , పరకాల స్థానాల్లో సొంత వర్గాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా హైకమాండ్‌కు తమ అవసరమైన శక్తినంతా నిరూపించుకోవాలని చూస్తున్నారు. రాజకీయంలో తాత్కాలిక వెనుకంజలు సహజమే అయినప్పటికీ, కార్యకర్తల బలంతో మళ్లీ పుంజుకుని కుమార్తెకు తిరుగులేని రాజకీయ భరోసా ఇవ్వడమే కొండా కుటుంబం ముందున్న ఏకైక లక్ష్యంగా కనిపిస్తోంది.

ఇక ఏటా 10 శాతం అద్దె..

హైదరాబాద్, : హైదరాబాద్ మహానగర పాలన, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ రీజియన్ బిల్లు-2026 కు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ద్వారా 1955 నాటి పాత జీహెచ్ఎంసీ చట్టానికి స్వస్తి పలుకుతూ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో అత్యాధునిక, సమన్వయపూర్వక పాలనా వ్యవస్థకు నాంది పలికారు. అయితే, ముసాయిదా బిల్లులో పొందుపరిచిన పన్ను పెంపు నిబంధనలపై అసెంబ్లీలో తీవ్ర చర్చ జరగడంతో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.బిల్లులో ప్రారంభంలో ప్రతిపాదించిన ఏటా 20 శాతం వరకు ఆస్తిపన్ను పెంపు నిబంధనపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఎంఐఎం, బీజేపీ సభ్యులు దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని పన్ను పెంపు గరిష్ఠ పరిమితిని 10 శాతానికి తగ్గిస్తూ సవరణ చేశారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సభలో ఈ సవరణను ప్రవేశపెట్టి, పన్ను పెంపు భారం సాధారణ పౌరులపై పడకుండా, కేవలం ధనిక వర్గాలు మరియు వర్గీకరించిన ఆస్తులకే ఈ గరిష్ఠ పరిమితి వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఈ కొత్త విధానంలో గతంలో ఉన్న వార్షిక అద్దె విలువ స్థానంలో భూమి, భవనం మూలధన విలువ ఆధారంగా ఆస్తిపన్నును లెక్కించనున్నారు. నివాస గృహాలకు 0.15 శాతం, వాణిజ్య సముదాయాలకు 0.75 శాతం చొప్పున పన్ను రేట్లను నిర్ణయించారు.

పేద ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ 375 చదరపు అడుగుల లోపు ఉండే ఇళ్లకు సంవత్సరానికి కేవలం రూ. 101 మాత్రమే పన్ను విధించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మార్పుల ద్వారా మెట్రోపాలిటన్ పరిధిలోని మూడు ప్రధాన కార్పొరేషన్లలో పన్ను విధానం ఒకే రూపంలో ఉండనుదం?.క్యూఆర్ చట్టం ద్వారా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడే అపెక్స్ గవర్నింగ్ కౌన్సిల్ కేవలం విధానపరమైన నిర్ణయాలు, నగర సమగ్ర అభివృద్ధి ప్రణాళికలకే పరిమితమవుతుందని, మేయర్లు , కార్పొరేటర్ల స్థానిక అధికారాలకు ఎలాంటి భంగం వాటిల్లదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

గార్ల/ మహబూబాబాద్ : గార్ల మండల కేంద్రంలో గడిచిన 20 రోజులుగా మిషన్ భగీరథ ద్వారా తీవ్ర కలుషిత నీరు సరఫరా కావడం, కొన్ని వార్డులలో అసలు నీటి సప్లై లేకపోవడంపై తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్షేత్రస్థాయి అధికారుల అజాగ్రత్తతో పాటు, తీవ్రమైన ప్రజా సమస్యను జిల్లా యంత్రాంగానికి నివేదించడంలో విఫలమైన ప్రభుత్వ నిఘా వర్గాల నిర్లక్ష్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారికి మెయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా విశ్వ జంపాల గార్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గార్ల మండల కేంద్రంలోని అనేక వార్డుల్లో నల్లాల ద్వారా పాకురు పట్టిన మురికి నీరు వస్తుండగా, కొన్ని వార్డులలో అసలు తాగునీటి సప్లై పూర్తిగా నిలిచిపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని మండిపడ్డారు. కలుషిత నీటిని వాడటం వల్ల గ్రామంలో డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఇప్పటికే ప్రజలు విష జ్వరాలతో హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2న గ్రామసభలో ఖాళీ బిందెలతో మహిళలు, వివిధ పార్టీలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపినా స్థానిక అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం దారుణమన్నారు. సెప్టెంబర్ 13, 14 తేదీలలో సరఫరా అయిన మిషన్ భగీరథ నల్ల నీళ్ల ఫోటోలను జత చేసినట్లు తెలిపారు?గ్రామంలో గత 20 రోజులుగా నీటి ఎద్దడి,

కలుషిత నీటి సరఫరా జరుగుతున్నా, మహిళలు రోడ్డెక్కి ధర్నాలు చేసినా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ నిఘా వర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని విశ్వ జంపాల ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం స్వచ్ఛమైన తాగునీరు పొందడం పౌరుల ప్రాథమిక హక్కు అని, దానిని అందించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందన్నారు.

కానూరులో రూ. 80 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



తాడిగడప మున్సిపాలిటీ,పరిధిలోని కానూరులో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (ఊంఒ) కార్పొరేట్ సామాజిక బాధ్యత (ఆూఖీ) నిధులు రూ. 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న మురుగునీటి డ్రైనేజీ నిర్మాణ పనులకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన (భూమిపూజ) చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ... విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉంటూ అఖీఆం పరిధిలో ఉన్న పెనమలూరు నియోజకవర్గంలో జనాభా, ఓటర్ల సంఖ్య రోజురోజుకూ వేగంగా పెరుగుతున్నారు. పెరిగిన జనాభాకు తగినట్లుగా మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారాయణల సహకారంతో భారీగా నిధులు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. తాడిగడప మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి సమగ్రంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో కానూరు ప్రధాన రహదారులు, డ్రైనేజీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక తాడిగడప మున్సిపాలిటీలో రూ. 66 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులను పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. సనత్ నగర్, మన కళ్యాణ మండపం, తులసీనగర్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే రోడ్డుకు ఇరువైపులా ప్రత్యేక డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.రూ. 80 లక్షల ఆూఖీ నిధులు,హెచ్ఏఎల్ (ఊంఒ) సహకారంతో కానూరు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు నిధులు వినియోగిస్తున్నాం.రూ. 100 కోట్లతో మాస్టర్ ప్లాన్: నియోజకవర్గ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కింద భారీగా నిధులు కేటాయింపు.హ్యామ్ (ఊంఒ) పథకం కింద సీసీ రోడ్లు: మున్సిపాలిటీ పరిధిలోని మట్టి రోడ్లన్నింటినీ త్వరలోనే సీసీ రహదారులుగా మార్చేందుకు రూ. 50 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తిచేశామన్నారు.డ్రైనేజీల విస్తరణ:
వర్షపు నీరు పొంగి ఇళ్లలోకి, పంట పొలాల్లోకి చేరకుండా రూ. 50 కోట్లతో సమగ్ర డ్రైనేజీ పనులకు త్వరలో టెండర్లు పిలుస్తున్నాము.రూ. 500 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్ సర్ఫేస్ వాటర్ ద్వారా ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించే ప్రాజెక్టుకు రూ. 500 కోట్ల డీపీఆర్ సిద్ధం చేయగా, తొలి విడతగా రూ. 250 కోట్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది అన్నారు.కలవపాములో రూ. 70 లక్షలు, ఉప్పులూరులో రూ. 70 లక్షల సీఎస్సార్ నిధులు ఇప్పటికే మంజూరు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాకు ఆక్వా ప్రొడక్ట్స్

విజయవాడ,: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు చెబితేనే ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. పన్నులు పెంచి ప్రపంచ దేశాలను కోలుకోలేని దెబ్బతీశారు. ఆ దేశానికి ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వస్తువుల పై భారీగా సుంకం పెంచి ప్రపంచంలో చాలా దేశాలను ఇబ్బంది పెట్టారు. అందులో బాధిత దేశంగా ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. అక్కడ పెంచిన సుంకాలతో మన దేశంపై పెద్ద ప్రభావమే పడుతోంది. ముఖ్యంగా ఆక్వారంగం కష్టాల్లో పడింది. రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీ మంత్రి నారా లోకేష్ చతురతతో వ్యవహరించారు. అమెరికా ద్వారా జరిగిన నష్టాన్ని ఆస్ట్రేలియాతో బత్తి చేయడంలో లోకేష్ సక్సెస్ అయ్యారు. ఇది నిజంగా ఏపీలోని ఆక్వారంగానికి ఉపశమనం కలిగించే విషయ మే.అగ్రరాజ్యం అమెరికాకు ఏపీ నుంచి ఆక్వా ఉత్పత్తులుఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. మొత్తం 100% ఉత్పత్తుల్లో 90 శాతం అమెరికాకే తరలిస్తుంటారు. అయితే ఆక్వాపై అమెరికాలో సుంకాలు పెంచడంతో.. ఏపీలో వాటికి సంబంధించిన ఉత్పత్తుల ధరలు గణనీ యంగా తగ్గుముఖం పట్టాయి. ఆక్వాతో పాటు పదిరకాల అనుబంధ రంగాలపై కూడా ఇది ప్రభావం చూపింది. ఒక్కసారిగా రొయ్యల ధరలు సైతం పతనం అయ్యాయి. వాస్తవానికి మన రొయ్యలు జపాన్, చైనా తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అయితే అమెరికాకు ఎగుమతి అవుతున్న ఉత్పత్తులపై సుంకం విధించడంతో అక్కడ డోర్ క్లోజ్ చేసినట్లు అయింది. దీంతో దేశీయ మార్కెట్ రంగంపై ఏపీ ఆక్వా ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు జపాన్ తో పాటు చైనాకు పరిమిత స్థాయిలోనే ఎగుమతులు అవుతున్నాయి. ఇటువంటి సమ యంలో ఆస్ట్రేలియా ఏపీ ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు ముందుకురావడం శుభ పరిణామం. దీనివెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఉంది. ఆస్ట్రేలియా ఆక్వారంగా అధికారులు, ప్రతినిధులు తో సమావేశం అయినలోకేష్ వారినిఒప్పించగలిగారు.ఆస్ట్రేలియా గతం లో భారత్ నుంచి రొయ్యలను దిగుమతి చేసుకునేది. అయితే వైట్ స్పాట్ వైరస్ రొయ్యలు కావడంతోభారత్ నుంచిదిగుమతులను రద్దు చేసుకుంది. అప్పటినుంచి మన రొయ్యలపై ఆస్ట్రేలియాలో నిషేధం కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఏపీ ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమత్తుల అంశంపై వారితో చర్చించారు. ఏపీలో ఈ రంగం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.

జగన్ లాయల్టీ కార్డ్...

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న శైలి హాట్ టాపిక్‌గా మారింది. క్రిమినల్ ఆరోపణలు , కేసులు ఎదుర్కొంటున్న స్వపక్ష నాయకులు, నేరుగా బాధితులను పరామర్శించడానికి బదులుగా, నిందితులు లేదా కేసుల్లో చిక్కుకున్న తన సొంత పార్టీ నాయకులకు బహిరంగ మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, తమ్మినేని సీతారం, ముస్తఫా, విరూపాక్షి అలాగే పలువురు సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టుల సందర్భాలలో జగన్ ప్రదర్శించిన వైఖరి దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. ఇది రాజకీయ అవగాహన లేక చేస్తున్న పని కాదని, దీని వెనుక అత్యంత పక్కాగా లెక్కించిన పొలిటికల్ క్యాలిక్యులేషన్ ఉందనేది ఎక్కువ మంది అభిప్రాయం. ఈ వ్యూహంలో మొదటి , అత్యంత ప్రధానమైన అంశం క్యాడర్‌కు లాయల్టీ సిగ్నల్ ఇవ్వడం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రమైన చట్టపరమైన, పోలీసు ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న తమ పార్టీ కార్యకర్తలకు మీ వెనుక నేనున్నాను అనే కొండంత అభయాన్ని అందించడం ద్వారా పార్టీ క్యాడర్ చెల్లాచెదురు కాకుండా జగన్ కాపాడుకుంటున్నారు. విపక్షంలో ఉన్నప్పుడు అధినేతే తమ రక్షణకు నిలబడకపోతే ద్వితీయ శ్రేణి నాయకత్వం, గ్రౌండ్ లెవల్ శ్రేణులు ఉత్సాహం కోల్పోతాయి. తప్పు ఒప్పనేది పక్కనబెడితే, నా మనుషుల కోసం నేను ఎంతటి రాజకీయ ఒత్తిడికైనా ఎదురెళ్తాను అనే భావనను క్యాడర్‌లో నూరిపోయడం ద్వారా పార్టీ నిర్మాణం పడిపోకుండా ఆయన వ్యూహాత్మక రక్షణ కవచం నిర్మిస్తున్నారు.అలాగే రెడ్ బుక్ రాజ్యాంగం, రాజకీయ కక్షసాధింపు అనే కౌంటర్ నరేటివ్‌ను సెట్ చేయడం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమ పార్టీ నేతలను రాజకీయ కక్షసాధింపుతోనే కేసుల్లో ఇరికిస్తున్నారని ప్రచారం చేయడం జగన్ వ్యూహంలో భాగం. ఏ కేసు వచ్చినా, దానిని తీవ్రమైన నేరంగా చూడకుండా పాలనా యంత్రాంగం, పోలీసు వ్యవస్థల దుర్వినియోగం గా వర్గీకరించడం ద్వారా కేసు తీవ్రతను తగ్గించే యత్నం చేస్తున్నారు.

రామప్పను కబళిస్తున్న మైనింగ్



వరంగల్, : ములుగు జిల్లాలో ప్రతిపాదించిన ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల ప్రాజెక్టుపై స్థానికులు, పర్యావరణవేత్తలు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయంతో పాటు 3 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్ప చెరువుపై మైనింగ్ ప్రభావం చూపే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభ్యంతరాల నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ప్రతిపాదిత ప్రాజెక్టు జియో ట్యాగింగ్ ప్రక్రియను వాయిదా వేశారు. శాస్త్రీయ, పర్యావరణ అధ్యయనాల అనంతరం నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన తెలంగాణలోని చారిత్రక రామప్ప ఆలయానికి సమీపంలో ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల ప్రాజెక్టు మరోసారి చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చేపట్టాలని ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల రామప్ప ఆలయంతో పాటు 3 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్ప చెరువుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు, పర్యావరణవేత్తలు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి స్థానికులు, పాలంపేట స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎస్‌డీఏ) కమిటీ సభ్యులు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ (కేహెచ్‌టీ) ప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవ్‌రావు భోర్కడే మంగళవారం ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు జియో ట్యాగింగ్ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మైనింగ్ ప్రాజెక్టుపై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్ హేమంత్.. శాస్త్రీయ, పర్యావరణపరమైన అంచనాలు పూర్తి అయిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ అంశంపై నిర్వహించిన సమావేశాల్లో జిల్లా యంత్రాంగంతో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, పీఎస్‌డీఏ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రామప్ప ఆలయం , చెరువు, పరిసర గ్రామాలపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని వారసత్వ పరిరక్షణ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కన్వీనర్, మాజీ ప్రొఫెసర్ ఎం. పాండురంగారావు వ్యతిరేకించారు. గనుల తవ్వకాల కోసం బ్లాస్టింగ్, డ్రిల్లింగ్, భారీ యంత్రాల వినియోగం చేపడితే రామప్ప చెరువు నిర్మాణంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రామప్ప చెరువుకు సుమారు 3 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని.. దాని నిర్మాణానికి ఏదైనా నష్టం జరిగితే దిగువ ప్రాంతాల్లోని గ్రామాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని పాండురంగారావు పేర్కొన్నారు. చెరువుకు సుమారు 5 కిలోమీటర్ల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడం కూడా పలు ప్రమాదాలకు దారితీయవచ్చని.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని కోరారు.ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు 40.4 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసేందుకు సింగరేణి గతంలో అనుమతులు పొందినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇందుకోసం 19 ఏళ్ల మైనింగ్ లీజు కూడా పొందినట్లు సమాచారం. ప్రాజెక్టు పరిధిలోని కొంత భూమిని సంస్థ ఇప్పటికే సేకరించి.. భూయజమానులకు పరిహారం చెల్లించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఈ ప్రాజెక్టులో సుమారు 314 హెక్టార్ల అటవీ భూమి.. మరో 1,448 హెక్టార్ల వ్యవసాయ, ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉన్నట్లు ప

కొత్త పొలిటికల్ పార్టీకి స్పేస్ ఉందా



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఏళ్ల తరబడి కీలక సూత్రధారిగా, వైసీపీకి ఆయువుపట్టులా వ్యవహరించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు సొంతంగా పార్టీ పెట్టేందుకు రెడీ అయ్యారు. తాను సీఎంని అవుతా అంటే ఇంకా తేడాగా ఉంటుందని .. జెన్ జీని సీఎంను చేస్తానని వింత మాటలు చెబుతూ ప్రెస్మీట్ పెట్టారు. ఆయన తీరు చూసిన వారికి ఎవరికైనా రాజకీయ ఉత్సాహం గానీ, దూకుడు గానీ కనిపించడం లేదని అనిపిస్తుంది తీవ్రమైన అలసట, ముఖంలో నీరసం స్పష్టంగా కనిపిస్తోంది. ఏదో ఒత్తిడితో ఆయన రాజకీయ ప్రకటన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది.విజయసాయిరెడ్డికి ఉన్న ఏకైక బలం ఆర్థిక వనరులు. రాజకీయాల్లో డబ్బు ఉంటే సరిపోదు, దానిని నమ్మివచ్చే నాయకులు, కేడర్ ఉండాలి అనేది ప్రాథమిక సూత్రం. విజయసాయిరెడ్డి వద్ద వనరులకు లోటు లేకపోయినా, కేవలం ఆయన పెట్టే ఖర్చులను చూసి , డిజిటల్ మీడియా ఫండింగ్‌ను ఆశించి వచ్చే అనుచరులు మాత్రమే ఆయన చుట్టూ చేరే అవకాశం ఉంది. ప్రజాదరణ, మాస్ ఇమేజ్ ఉన్న రాజకీయ నేతలెవరూ తమ భవిష్యత్తును ఆయన కొత్త పార్టీకి తాకట్టు పెట్టే సాహసం చేయరు. నియోజకవర్గాల్లో పట్టున్న నాయకులు కాకుండా, కేవలం నిధులు గుంజుకునే అవకాశం కోసమే వచ్చే ద్వితీయ శ్రేణి నేతలు, తాత్కాలిక అవకాశవాదులతో పార్టీ నడపడం ద్వారా ఆయనకు రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు. చివరికి మిగిలేది కేవలం ఖర్చు మాత్రమే.ఈ కొత్త ప్రయోగం వెనుక ఆయన అసలు కారణం ఏమిటన్న ప్రశ్న వస్తోంది. వైసీపీని వీడిన నాటి నుంచి జగన్ వైఖరిపై తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ, జగన్ పక్కన తనకు దక్కాల్సిన ప్రాధాన్యత , స్థానం మళ్లీ లభిస్తుందనే ఆశ ఆయనలో లోలోపల ఉందనే సంకేతాలు పదే పదే కనిపిస్తున్నాయి. నేరుగా వైఎస్సార్‌సీపీలోకి వెళ్లలేని పరిస్థితి ఉండటంతో, బయట ఒక మూడో ప్రత్యామ్నాయంగా లేదా ఒక రాజకీయ శక్తిగా తన ఉనికిని చాటుకోవడం ద్వారా.. జగన్ తన ప్రాధాన్యతను గుర్తించేలా చేయాలనే ఒక బార్గేనింగ్ స్ట్రాటజీ కూడా ఇందులో దాగి ఉండవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.మరోవైపు, పాత కేసుల నుంచి రక్షణ, రాజకీయ రంగంలో కొనసాగుతున్నామనే ఒక కవచాన్ని కాపాడుకోవడం లేదా ఇతర కేంద్ర పార్టీల ఒత్తిళ్లకు తలొగ్గడమూ ఈ కొత్త పార్టీ వెనుక కారణాలు కావచ్చు. అయితే, సొంతంగా ప్రజాకర్షణ లేని వ్యూహకర్తలు పార్టీలు పెట్టి జనం ముందుకు వెళ్లినప్పుడు ఎదురయ్యే ఆర్థిక, రాజకీయ పరాభవాలు చరిత్రలో చాలానే ఉన్నాయి. సాయిరెడ్డి వంటి సీనియర్ ఆడిటర్, వ్యూహకర్తకు ఈ విషయం తెలియంది కాదు. అయినప్పటికీ, ఆశయం కంటే ఒత్తిళ్లు, వ్యూహాల కంటే ఖర్చులే ఎక్కువగా ఉన్న ఈ కొత్త రాజకీయ ప్రయాణంలో విజయసాయిరెడ్డికి లభించే రాజకీయ మైలేజ్ అతిస్వల్పమే. పార్టీ నిర్మాణం, డిజిటల్ మీడియా నిర్వహణ పేరిట కోట్లాది రూపాయల ఖర్చు మినహా.. క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంకు ఏమీ ఏర్పడదు.

కాలుష్య నియంత్రణలో ఢిల్లీ బెస్ట్



విశాఖపట్టణం: రాజధాని ఢిల్లీతో పోటీ పడడమే కాదు బెస్ట్ ర్యాంక్ ని విశాఖపట్నం అందుకుంది. దేశ రాజధానితో సమానంగా విశాఖ పెర్ఫార్మెన్స్ చేయడం ఇక్కడ విశేషం. ఏ విషయంలో అంటే కాలుష్య నియంత్రణలో. పకడ్బందీగా చర్యలు తీసుకుని విశాఖ దేశంలోనే మంచి ర్యాంక్ ని అందుకుంది. అలాగే ఢిల్లీ తో కలసి 21వ ర్యాంక్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో ఢిల్లీ విశాఖ 21వ ర్యాంక్ ని కలిసి పంచుకున్నాయి. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకులలో విశాఖ ఈ విధంగా ఇంట్రెస్టింగ్ రిజల్ట్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకులలో లక్నోకు అగ్ర స్థానం దక్కింది. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో నంబర్ వన్ గా నిలిచింది. అలాగే ఇండోర్ రెండో స్థానంలో ఉంటే 195 పాయింట్లతో జబల్‌పూర్ మూడో స్థానంలో ఉంది. ఇక ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గత ఏడాది ఢిల్లీ 32వ స్థానంలో ఉంది. అయితే ఈసారి ఢిల్లీ తన ర్యాంకును మరింతగా మెరుగుపరుచుకోవడం విశేషంగా పేర్కొంటున్నారు. దేశంలో చూస్తే ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో ఉంటే పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి.ఏమిటీ ర్యాంకులు వీటి వెనక కథ ఏంటి అంటే ఈ ర్యాంకులు అందుకున్న నగరాల్లో కాలుష్యం పూర్తిగా తొలగిపోయింది అని కాదు, అయితే కాలుష్యం విషయంలో ఈ నగరాలు తీసుకుంటున్న కీలక చర్యలు, రోడ్లపై దుమ్ము ధూళీ లేకుండా సక్రమంగా ఉంచడం, పేరుకుపోకుండా ఘన వ్యర్థాల తొలగింపు, వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వెదజల్లే ఉద్గారాలను వీలైనంత మేరకు తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, కాలుష్యం మీద ప్రజలలో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులను జాతీయ స్థాయిలో ప్రకటిస్తారు. ఈ నగరాలలో గాలి నాణ్యత తక్కువగా ఉండొచ్చు అయితే కాలుష్య నియంత్రణ చర్యలు బలంగా అమలు అవుతున్నందువల్ల ఏదో నాటికి నాణ్యమైన గాలి ఆ నగరాలకు దక్కుతుందని అంటున్నారు. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తోంది నిజానికి ఢిల్లీ అంటేనే కాలుష్యం అని చెబుతారు. శీతాకాలంలో అయితే ఢిల్లీలో ఎవరూ ఉండలేని పరిస్థితి తలెత్తుతుంది. విపరీతంగా వచ్చే పొగమంచు అలాగే విషపూరితమైన గాలి ఉన్నప్పటికీ ఢిల్లీ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకున్న చర్యలు గొప్పగా ఉన్నాయని అంటున్నారు. దీని వల్ల ఢిల్లీ ఏదో నాటికి కాలుష్యం కోరల నుంచి బయట పడుతుంది అని అంటున్నారు. అలా పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. ఇక విశాఖ విషయం తీసుకుంటే అంతకంతకు ఈ నగరంలోనూ కాలుష్యం పెరిగిపోతోంది. అయితే దానిని నిరోధించేందుకు సరైన సమగ్రమైన చర్యలు చేపడుతూ విశాఖ కూడా దీ బెస్ట్ అనిపించుకుంటోంది. అందుకే మంచి ర్యాంక్ ని పొందింది అని అంటున్నారు.

కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్



ఏలూరు: నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డేటా-డ్రివెన్ గవర్నెన్స్‌కు, రిపోర్ట్ కార్డులకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. పాలనలో సీనియారిటీ, పొత్తులు చూడకుండా పనితీరునే ప్రామాణికంగా తీసుకుంటారనే సందేశాన్ని ప్రజల్లోకి పంపాలనేది ఆయన ఆలోచన కావచ్చు. రాష్ట్రాభివృద్ధికి కూటమి స్థిరత్వం ఎంత ముఖ్యమో గ్రహించిన క్రమంలో, వ్యూహాత్మకంగా మైక్రో మేనేజ్‌మెంట్ వ్యాఖ్యలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయకపోవడం చంద్రబాబు చేసిన ఒక చిన్న రాజకీయ అంచనా పొరపాటేనని నిపుణులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించాలంటే రిపోర్ట్ కార్డులను అమలు చేయడం ఎంత ముఖ్యమో, మిత్రపక్షాల ఆత్మగౌరవాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమన్న భావన వ్యక్తమవుతోంది.

న్యాయపోరాటంలో డీఎస్సీ అభ్యర్థులు



విజయవాడ, : మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కష్టాన్ని, పారదర్శకంగా జరిగిన నియామకాల ప్రక్రియను దెబ్బతీసేలా సాగుతున్న ఫేక్ ప్రచారాలపై ఇక కేవలం ప్రెస్ మీట్ల స్పష్టతలతో సరిపెట్టుకోవడం సాధ్యం కాదు. నిబంధనల ప్రకారం కష్టపడి మెరిట్ సాధించి ఉద్యోగాలు పొందిన టీచర్లు తమ కష్టాన్ని కించపరిచేలా సోషల్ మీడియా, కొన్ని మీడియా ఛానెళ్లలో జరుగుతున్న తప్పుడు దాడిపై నేరుగా న్యాయపోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చింది. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ తమ ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న వారిపై ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిగతంగా సివిల్, క్రిమినల్ పరువునష్టం కేసులు వేయడం ద్వారానే ఈ వికృత క్రీడకు అడ్డుకట్ట పడుతుంది.ఆరోపణలకు గురవుతున్న బాధిత ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఒక వేదికపైకి వచ్చి, రూ. కోట్ల పరిహారాన్ని డిమాండ్ చేస్తూ క్రిమినల్ దావాలు దాఖలు చేయాలి. ఫేక్ స్కామ్ అంటూ కోర్టు పరిధిలో తేలని విషయాలను జడ్జిమెంట్లుగా ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, యూట్యూబర్లు, రాజకీయ నాయకులకు లీగల్ నోటీసులు పంపాలి. స్వయంగా కష్టపడి సాధించుకున్న ఉద్యోగాన్ని సవాలు చేస్తూ విచారణ పేరుతో మానసిక క్షోభకు గురిచేస్తున్న ప్రతి ఒక్కరినీ కోర్టు బోనులో నిలబెట్టినప్పుడే, బాధ్యతారాహిత్యంగా మాట్లాడే వారికి చట్టం పవర్ ఏంటో అర్థమవుతుంది.మరోవైపు ఏపీ ప్రభుత్వం కూడా ఇక ఎంతమాత్రం ఉపేక్షించే ధోరణిలో ఉండకూడదు. అధికారులు ప్రతిసారీ స్క్రీన్లపై ఆధారాలు చూపుతూ కేస్-టు-కేస్ ఓపికగా సమాధానాలు ఇచ్చినంత కాలం ఇచ్చారు. కానీ, ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ వ్యవస్థల పరువు తీయడమే లక్ష్యంగా కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్న వారిపై ప్రభుత్వమే స్వయంగా కేసులు నమోదు చేయాలి. ఫేక్ న్యూస్, డీఎస్సీ నియామకాల ప్రాసెస్‌పై ఎప్పటికప్పుడు వస్తున్న ఆరోపణలు, సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారాలు కేవలం ఒక వ్యవస్థను మాత్రమే కాకుండా, రాత్రింబవళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన వేలాదిమంది ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కూడా దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే వివరణలు లేదా పత్రికా ప్రకటనలు కేవలం తాత్కాలిక సడలింపునిస్తాయే తప్ప, ఇలాంటి దుష్ప్రచారాలకు శాశ్వత ముగింపు పలకలేవు. చట్టం ఇచ్చిన రక్షణలను సద్వినియోగం చేసుకుంటూ, ఆధారాలు లేని తప్పుడు ప్రచారాలపై కఠినమైన చట్టపరమైన చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది.భారతీయ శిక్షాస్మృతి పరిధిలోని క్రిమినల్ నిబంధనల ప్రకారం కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించినందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చు. అంతేకాకుండా, సివిల్ కోర్టులలో కోట్ల రూపాయల పరువు నష్టం దావాలు వేయడం ద్వారా తప్పుడు ప్రచారం చేసేవారికి ఆర్థికపరమైన భయాన్ని కలిగించవచ్చు. సోషల్ మీడియా ద్వారా ఈ ప్రచారాలు జరుగుతున్నందున, సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం కింద కూడా ఫిర్యాదులు చేసి, ఆయా ఖాతాలను బ్లాక్ చేయించడంతో పాటు బాధ్యులపై సైబర్ కేసులు నమోదు చేయవచ్చు. ప్రభుత్వం , విద్యాశాఖ కేవలం ప్రేక్షక పాత్ర వహించకుండా, డిఫెన్సివ్‌గా సమాధానాలు ఇవ్వడంతో సరిపెట్టకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించే అధికారిక పరీక్షల పై అసత్యాలు వ్యాప్తి చేయడం ప్రభుత్వ ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుంది. కాబట్టి, సదరు ఉద్దేశపూర్వక దాడి వెనుక ఉన్న మూలాలను గుర్తించి, పోలీసు శాఖ ద్వారా సుమోటోగా కేసులు నమోదు చేయడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా డైరెక్ట్ క్రిమినల్ కంప్లైంట్ నమోదు చేయించడం ప్రభుత్వం వైపు నుంచి జరగాల్సి ఉంది. వివరణల కాలం ముగిసింది..

జనసేనలో చేరికలకు బ్రేక్...



కాకినాడ, : జనసేన పార్టీ నాయకత్వం ఆత్మవిమర్శ చేసుకోవాల్సి ఉంది. జనసేన లో చేరికలు లేవు. సొంత సామాజికవర్గం నేతలే జనసేనలో చేరకుండా కూటమి లోని టీడీపీలో చేరుతున్నారు. దీనికి కారణం ఏంటి? లోపాలు ఎక్కడ? అన్నదానిపై నమీక్ష చేసుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమయింది. తాజాగా ఉత్తరాంధ్రలో జనసేన బలోపేతానికి చిన్న శ్రీనును చేర్చుకోవాల్సి ఉండగా, ఆయన పసుపు కండువా కప్పుకోవడం పార్టీలోనూ చర్చనీయాంశమైంది. నాయకత్వంలో ఏకపక్ష నిర్ణయాలు, తమకు రాజకీయ భవిష్యత్ ఉండదన్న భావన ఎక్కువగా ఉండటం వల్లనే జనసేనలో చేరికలు లేవన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. జనసేన పార్టీలో 2024 ఎన్నికల తర్వాత ఆశించిన స్థాయిలో చేరికలు లేకపోవడానికి, లేదా వలసలపై పార్టీ ఆచితూచి అడుగులు వేయడానికి ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. గతంలో చేరికలపై కొన్ని విమర్శలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం 2026 నాటికి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా 14 మంది సభ్యులతో కూడిన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసి, పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారు... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇతర పార్టీల నుంచిప్రధానంగా వైసీపీ నేతలను చేర్చుకుంటే, స్థానికంగా ఉన్న టీడీపీ లేదా బీజేపీ నేతలతో వివాదాలు వచ్చే అవకాశం ఉంటుంది. కూటమిలో ఎలాంటి ఘర్షణలు రాకూడదనే ఉద్దేశంతోనే చేరికలపై జనసేన అధినాయకత్వం ఆచితూచి వ్యవహరించింది. కూటమి ఒప్పందంలో భాగంగా జనసేన పరిమిత సంఖ్యలోనే పోటీ చేసింది. భవిష్యత్తులో కూడా సీట్ల సర్దుబాటు ఉంటుంది కాబట్టి, ఇతర నియోజకవర్గాల నుండి పెద్ద నేతలు వచ్చినా వారికి టికెట్లు ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చు. ఈ క్లారిటీ ఉండటం వల్లే వలసలు నెమ్మదించాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి జెండా మోసిన పాత నాయకులు, 'వీర మహిళలు', కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుండి వచ్చే వలస నేతలకు ప్రాధాన్యత ఇస్తే, సొంత క్యాడర్ అసంతృప్తికి గురవుతుందనే ఆలోచన కూడా ఉంది. గతంలో పార్టీలో చేరిన కొందరు నేతలకు తగిన ప్రాధాన్యత దక్కలేదనే టాక్ నడిచింది. అలాగే క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి కమిటీల ఏర్పాటు ఆలస్యం కావడం వల్ల కూడా కొత్తగా చేరే వారికి సరైన దిశానిర్దేశం లేకుండా పోయింది ఎన్నికల విజయం తర్వాత పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖల మంత్రిగా ప్రభుత్వ బాధ్యతల్లో బిజీ అయ్యారు. దీనివల్ల రాజకీయ చేరికల కంటే పాలనపై, గ్రామాల అభివృద్ధిపై ఆయన ఎక్కువ సమయం కేటాయించారు. ఈ గ్యాప్‌ను భర్తీ చేయడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జూన్ 2026లో 14 మంది సభ్యులతో ఒక అధికారిక చేరికల కమిటీని ఏర్పాటు చేశారు. ఇతర పార్టీల నేతలు, విద్యావంతులు, సామాజికవేత్తలను పార్టీలోకి క్రమపద్ధతిలో ఆహ్వానించ డానికి మరియు పార్టీ సభ్యత్వ నమోదును భారీగా పెంచడానికి ఈ చర్యలు చేపట్టారు. కానీ జనసేనలోచేరాలంటే షరతులు వర్తిస్తాయి అన్నట్లు వ్యవహారం ఉందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే జనసేనలో చేరి సీటు సంపాదించడం కంటే టీడీపీ, బీజేపీలో చేరి టిక్కెట్ పొందడం సులువు అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. దీనివల్లనే చేరికలు పెద్దగా లేవన్నది సుస్పష్టం. చేర్చుకున్న నేతలతో పార్టీ బలోపేతం అవుతుందన్నదీ నిజం కాకపోవచ్చు. కానీ పార్టీని బలోపేతం చేయాలంటే ప్రస్తుతమున్న నాయకత్వానికి పగ్గాలు అప్పగిస్తే ఫలితం అనుకూలంగా ఉంటుందన్నఅభిప్రాయం జనసేనలో ఎక్కువగా వినపడుతుంది.

పార్టీల పేర్లతో ఐడీలు తీవ్రమైన ఈగో పోరు



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వ విధానాలు, విజయాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుపడుతున్న ప్రధాన శక్తి ప్రతిపక్షం కంటే కూడా ఇరు పార్టీల సానుభూతిపరులుగా సోషల్ మీడియాలో చెలామణి అవుతున్నవారే. అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్షేత్రస్థాయిలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పొత్తు ధర్మాన్ని పాటించి పాలనపై దృష్టి సారిస్తుంటే, సోషల్ మీడియాలో ఇరు పార్టీల పేర్లతో తిరిగే ఐడీలు తీవ్రమైన ఈగో పోరుతో కూటమి స్ఫూర్తికే ఘోరమైన విఘాతం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సినీ హీరోల అభిమానుల మధ్య ఉండే పాత కక్షలు, వ్యక్తిగత ఆధిపత్య పోరును రాజకీయాలకు రుద్ది, పరస్పరం పార్టీ అధినేతలను, వారి కుటుంబ సభ్యులను అనభ్యకరంగా దూషించుకునే స్థాయికి దిగజారిపోతున్నారు.సాధారణంగా ఏ రాజకీయ పార్టీకైనా సోషల్ మీడియా విభాగం లేదా సానుభూతిపరులు అనేది ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా సంస్కరణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే డిజిటల్ సైన్యంలా పనిచేయాలి. అయితే ఈ రెండు పార్టీల సోషల్ మీడియా అతివాదులు మాత్రం ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలను పక్కనబెట్టి.. పరస్పరం చురకలు వేసుకోవడానికి, ఎన్టీఆర్ లేదా చిరంజీవి వంటి దిగ్గజాల పేర్లను లాగి బురద చల్లుకోవడానికే సమయాన్ని వెచ్చిస్తున్నారు. అసలైన ప్రాధాన్యతలను విడిచిపెట్టి వ్యక్తిగత ద్వేషాన్ని ప్రచారం చేసే వీరు ఎంతమాత్రం పార్టీ సానుభూతిపరులు అనిపించుకోరు, పైగా ప్రత్యర్థి పార్టీ వైఎస్ఆర్‌సీపీకి అయాచితంగా పొలిటికల్ అడ్వాంటేజ్‌ను ప్లేట్‌లో పెట్టి ఇస్తున్నారు.వైసీపీ అమలు చేస్తున్న ఫేక్ నెరేటివ్‌లు, ప్రభుత్వ విధానాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను సంయుక్తంగా తిప్పికొట్టాల్సిన సమయంలో.. ఈ రెండు వర్గాలు ఒకరి శాఖల్లోని లోపాలను మరొకరు వెతికి నెట్‌లో రచ్చకెక్కడం కూటమి ప్రభుత్వ పరువు తీస్తోంది.

ఇటు టీడీపీ శ్రేణులు, అటు జనసేన సైనికులు పరస్పరం డిపార్ట్‌మెంట్ వ్యాఖ్యలపై కౌంటర్లు ఇచ్చుకోవడం వల్ల ప్రజల్లోకి ప్రభుత్వంలో సమన్వయం లేదు అనే తీవ్ర ప్రతికూల సంకేతాలు వెళ్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ కీలక సమయంలో, ప్రయివేటు అకౌంట్ల నుంచి జరిగే ఈ విపరీతమైన ఈగో వార్ రాజకీయంగా కూటమి పునాదులకే ఎసరు పెట్టే ప్రమాదం ఉంది. దీన్ని ఆసరా చేసుకుని వైసీపీ సోషల్ మీడియా టీడీపీ, జనసేన పేరుతో ఫేక్ అకౌంట్లను రంగంలోకి తెచ్చి మరింతగా వివాదాలను పెంచుతోంది.ఈ పరిస్థితికి చెక్ పెట్టాలంటే కేవలం హెచ్చరికలు, హితవులతో సరిపెట్టుకుంటే లాభం లేదు. ఇరు పార్టీల నాయకత్వాలు సీరియస్‌గా స్పందించి, తమ అధికారిక సోషల్ మీడియా వింగ్‌ల ద్వారా క్రమశిక్షణను కఠినంగా అమలు చేయాల్సి ఉంది. హద్దులు దాటి పరస్పర అధినేతలను, కుటుంబ సభ్యులను అసభ్యకరంగా దూషిస్తున్న ఐడీలను గుర్తించి, వారు సొంత కేడర్ అయినా సరే సైబర్ పోలీసుల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదా పార్టీల నుంచి బహిరంగంగా దూరం పెట్టడం చేయాలి. పార్టీ ఆత్మగౌరవం కంటే కూటమి బంధం, ప్రభుత్వ స్థిరత్వమే ముఖ్యమని ఇరు అధినేతలు కేడర్‌కు గట్టిగా స్పష్టం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

రాజకీయాలలో కులాల పట్టింపులు



ఏలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. సహజంగానే ఏపీ రాజకీయాలలో కులాల పట్టింపులు ఎక్కువగా ఉంటాయి. ఎన్నికల సమయంలో ఇవి ఎక్కువ ప్రభావం చూపిస్తుంటాయి.2024 లో జరిగిన ఎన్నికల్లో ఏపీ రాష్ట్రంలో జనసేన, బిజెపి, టిడిపి కలిసి పోటీ చేశాయి. కూటమిగా ఏర్పడి అధికారాన్ని దక్కించుకున్నాయి. మూడు పార్టీలకు కూటమి ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యం లభించింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. ఏపీ అభివృద్ధి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో మూడు పార్టీలకు తన ప్రాధాన్యం దక్కే విధంగా ఆయన అడుగులు వేస్తున్నారు.మూడు పార్టీల అధినాయకులు ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం ఉండే విధంగా ఆలోచనలు చేస్తుంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి మరో విధంగా ఉంది. కొంతమంది ఎమ్మెల్యేలు.. మిగతా నాయకులు వేరే విధంగా వ్యవహరిస్తున్నారు. వైసిపికి లాభం చేకూర్చే విధంగా మాట్లాడుతున్నారు. సహజంగానే ఇలాంటి అవకాశం కోసం వైసిపి ఎదురుచూస్తూ ఉంటుంది. పైగా ఆ పార్టీ చేతిలో మీడియా ఉంది. అందువల్లే జనసేన, టిడిపి, బిజెపి లో దిగువ స్థాయి నాయకుల అసంతృప్తి వ్యాఖ్యలకు విపరీతమైన ప్రాధాన్యం ఇస్తూ ఉంది. ఇలాంటి వ్యాఖ్యల వల్ల ప్రజల్లో నాయకులు చులకన అవుతారు. కానీ ఆ విషయం కూటమిలోని పార్టీల కిందిస్థాయి నాయకులకు అర్థం కావడం లేదు.తాజాగా జనసేన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్థానిక ఎన్నికల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన గెలిచిన చోట టిడిపి వాళ్ళను గౌరవిస్తున్నామని.. టిడిపి వాళ్ళు గెలిచిన చోట జనసేన నాయకులను గౌరవించడం లేదని.. ఈ సమస్య మీద నేరుగా ఒకే చంద్రబాబు.. పవన్ కళ్యాణ్ తో మాట్లాడుతామని శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. గడచిన కొంతకాలంగా కార్యకర్తల బాధ చూశామని.. ఇకపై వారు బాధపడకుండా చూసుకుంటామని శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యకర్తల ప్రవర్తన ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని.. స్థానిక ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంటామని శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఇటువంటి వ్యాఖ్యలను అంతర్గతంగా చేసుకోవాలి. సాధారణంగా ఒక కుటుంబంలో ఎన్నో సమస్యలు ఉంటాయి.. సానుకూల ధోరణిలో మాట్లాడుతూ ఉంటే ఆ సమస్యలు పరిష్కారం అవుతూ ఉంటాయి. కూటమిగా ఉన్న మూడు పార్టీలలో కూడా సమస్యలు లేవని కాదు. కాకపోతే వాటిని సానుకూల దృక్పథంతో చర్చించుకుంటే బాగుంటుంది. అలాకాకుండా ఇలా అసంతృప్తి వ్యక్తం చేస్తుంటే సమస్యలు వెలుగు చూస్తూనే ఉంటాయి. ఇక్కడ జనసేన నాయకులకు టిడిపి ఎమ్మెల్యేలు గౌరవం ఇవ్వాలి. వాళ్ల సమస్యలను పరిష్కరించుకోవాలి. ఏదైనా ఉంటే కలిసి మాట్లాడుకోవాలి. అలాకాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే మొదటికే మోసం వస్తుంది. స్థానిక ఎన్నికల సమయంలో ఇటువంటి ధోరణి కొనసాగిస్తే కూటమికి మొదటికే మోసం వస్తుంది.

వైసీపీకి భీమిలి టెన్షన్



విశాఖపట్టణం : భీమిలి వైసీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆ పార్టీని వీడటం పొలిటికల్ ఈక్వేషన్స్‌ను మార్చేస్తుంది. గ్రేటర్ విశాఖ పరిధిలో ఉన్న భీమిలి రాజకీయంగా చాలా ప్రాముఖ్యత ఉన్న నియోజకవర్గం. ఈ సెగ్మెంట్‌లో పట్టు పెంచుకోవాలని వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో ప్రయోగాలు చేస్తూ వస్తుంది. ఒక్క 2019లో పార్టీ వేవ్ వచ్చినప్పుడు మినహా.. 2014, 2024లో రెండుసార్లు ఫ్యాన్ పార్టీ ఇక్కడ ఓడిపోయింది. అయితే ఇప్పుడు చిన్న శ్రీను తర్వాత భీమిలిలో వైసీపీకి పెద్దదిక్కెవరు అనేది బిగ్ క్వశ్చన్ మార్క్‌గా మారింది. పార్టీ, క్యాడర్ లీడర్లను ముందుండి నడిపించడమే కాకుండా..చిన్న శ్రీను ప్లేస్‌ను రీప్లేస్ చేసే లీడర్ ఎవరు.? మళ్లీ కొత్త నేతను తెరపైకి తెస్తారా.? విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌ను వైసీపీ అధిష్టానం భీమిలికి షిఫ్ట్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది.కొత్త చట్టాలను పరిశీలించండివిశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటిదాకా పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే భీమిలిలో టీడీపీ ఏడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కోసారి గెలిచాయి. ఇక భీమిలిలో 2019లో వైసీపీ గెలిచినా రాజకీయంగా పట్టు సాధించలేకపోయింది. మూడు వర్గాలు ఆరు గ్రూపులు అన్నట్లుగా అంతర్గత కుమ్ములాటలతో సరిపెట్టారు. మరోవైపు భీమిలీ వైసీపీ నాయకత్వ బాధ్యతలు ఎవరికి ఇచ్చినా వారు తప్పుకోవడం నెగెటివ్ సెంటిమెంట్‌గా టాక్ నడుస్తోంది. దాంతో విశాఖ జిల్లాలో రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇప్పుడు అయోమయంలో పడిపోయినట్లు అవుతోంది.భీమిలి ఇంచార్జ్‌గా 2024 డిసెంబర్‌లో చిన్న శ్రీనుకు బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధినాయకత్వం. దాదాపుగా రెండేళ్ల పాటు ఆయన పార్టీ బాధ్యతలను చూస్తూ వచ్చారు. అంగబలం అర్ధ బలం ఉండటంతో పాటు బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయన భీమిలిలో వైసీపీని పటిష్టం చేసేందుకు ఎంతో కొంత శ్రమించారు. ఆయనే 2029 ఎన్నికల్లో భీమిలి నుంచి ఎమ్మెల్యేగా వైసీపీ తరఫున చేస్తారని అంతా అనుకున్నారు. కానీ స్థానిక ఎన్నికల ముందే ఆయన సడెన్‌గా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేశారు. దాంతో లోకల్ ఫైట్ దూసుకొస్తున్న వేళ వైసీపీ ఇక్కడ నాయకత్వ లేమితో సతమతమవుతోంది. వైసీపీ గడచిన మూడు ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది. అందులో 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన కర్రి రాము అయితే అప్పట్లో ఓడిపోగానే వైసీపీకి రాజీనామా చేశారు.రాజకీయ వార్తలు చదవండి2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అవంతి శ్రీనివాస్ భీమిలి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేశారు. తీరా ఓటమి చెందగానే పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్లేస్‌లో చిన్న శ్రీనును ఇంచార్జ్‌గా పెడితే..సరిగ్గా స్థానిక ఎన్నికల వేళ ఆయన సైకిల్ ఎక్కేయడంతో వైసీపీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. లోకల్ బాడీస్‌లో ఏకగ్రీవాలు జరగనిచ్చే ముచ్చటే లేదని వైసీపీ అంటోంది. కానీ భీమిలీ సీటులో ఆ పార్టీకి ఇంచార్జే లేడు. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఎవరిని తెచ్చిపెట్టినా కూడా ఆయన అందరికీ పరిచయం అయ్యేలోపే స్థానిక ఎన్నికల అయిపోతాయని అంటున్నారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన అన్ని విధాలుగా రాజకీయంగా పట్టు బిగించారు. దానికి తోడు భీమిలిలో జనసేన, టీడీపీ రెండూ కూడా బలంగా ఉన్నాయి. భీమిలి ఇంచార్జ్ విషయంలో వైసీపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి..!

కేశినేని చిన్న కొడుకు పొలిటికల్ ఎంట్రీ..



విజయవాడ, : విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కుమారుడు వెంకట్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆయన మేయర్ రేసులో ఉన్నారంటూ కొంతమంది పోస్టులు పెట్టారు. ఈ ప్రచారంపై ఎంపీ చిన్ని స్పందించారు. తన కుమారుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. తన కుమారుడు ప్రస్తుతం వ్యాపార కార్యకలాపాలలో ఉన్నట్లు తెలిపారు విజయవాడ ఎంపీ చిన్ని.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్) కుమారుడు వెంకట్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారా? అంటూ కొద్దిరోజులుగా కేశినేని చిన్ని కుమారుడి పొలిటికల్ ఎంట్రీపై సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. వెంకట్ విజయవాడ మేయర్ రేసులో ఉన్నారంటూ కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. తాజాగా ఈ అంశంపై ఎంపీ కేశినేని చిన్ని స్పందించారు.. తన కుమారుడి రాజకీయ ప్రవేశంపై స్పష్టత ఇచ్చారుతన కుమారుడు కేశినేని వెంకట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని.. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టత ఇచ్చారు ఎంపీ కేశినేని చిన్ని. వెంకట్ ప్రస్తుతం తన వ్యాపార కార్యకలాపాలకు మాత్రమే పరిమితం అయ్యారని.. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారని తెలిపారు. కాబట్టి ఇటువంటి నిరాధారమైన ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని విజ్ఞప్తి చేశారు.విజయవాడ మేయర్ రేసులో 'జెన్ జీ' మార్క్.. కేశినేని వెంకట్ బాబు విజన్ అండ్ మిషన్ అంటూ కొందరు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు.విజయవాడ నగర కార్పొరేషన్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కుమారుడు కేశినేని వెంకట్ మేయర్ రేసులో నవతరం ఆలోచనలకు ప్రతీకగా, 'జెన్ జీ' ప్రతినిధిగా రంగంలోకి దిగుతున్నారన్నారు. నగర యువత ఆకాంక్షలను చట్టసభలు, పాలనా వేదికలపై వినిపించేందుకు సిద్ధమవుతున్నారనేది ఆ పోస్ట్ సారాంశం.అంతర్జాతీయ ప్రమాణాలపై అవగాహనతో విజయవాడను సాంకేతికతతో అనుసంధానించిన 'స్మార్ట్ సిటీ'గా మార్చడమే ప్రధాన ధ్యేయమని పోస్ట్‌లో ప్రస్తావించారు. ?యువత ? ఉపాధి ? స్కిల్ హబ్స్: స్థానిక యువత కోసం ఐటీ/స్టార్టప్ అవకాశాలు పెంపొందించడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు స్థాపించడం మరియు క్రీడా ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఎంపీ కేశినేని చిన్ని ప్రజాసేవా నిబద్ధతతో డివిజన్ల వారీగా స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతారన్నారు. ?పచ్చదనం ఉ ఆధునిక మౌలిక వసతులు: భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, ఆధునిక పారిశుధ్య యాజమాన్యం, సులభతర రవాణా మరియు కెనాల్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు స్పష్టమైన రోడ్ మ్యాప్ ఉందన్నారు. ?సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా పరిపాలనలో వేగం, పారదర్శకత తీసుకొస్తూ.. విజయవాడ నగర అభివృద్ధికి సరికొత్త దిశానిర్దేశం చేయడానికి వెంకట్ బాబు రాక నగరంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోందని ప్రచారం చేస్తున్నారు. ఈ పోస్టులపై కేశినేని చిన్ని స్పందించారు.. తన కుమారుడి పొలిటికల్ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని.. క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారని స్పష్టత ఇచ్చారు.

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కొత్త బాధ్యతలు



విజయవాడ, : ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో కేర్ టేకర్లను నియమించనుంది. మొత్తం వి222 మందిని విద్యార్థుల సంరక్షణ కోసం నియామకం చేపట్టనుంది. ఈ హాస్టల్స్‌లో కేర్ టేకర్లుగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98 మంది మహిళా పోలీసులు, 124 మంది వీఆర్ఏలను నియమించాలని నిర్ణయించారు. త్వరలోనే వీరిని ఈ కేర్ టేకర్ పోస్టుల్లో నియమించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సంరక్షణ కేర్ టేకర్లను నియమించనుంది. రాష్ట్రవ్యాప్తంగా కేర్ టేకర్లనుగా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98మహిళా పోలీసులు, 124మంది వీఆర్ఏలను నియమించాలని నిర్ణయించింది. ఈ కేర్ టేకర్ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తున్నారో ఇప్పటికే స్వర్ణ సచివాలయ అధికారులు బీసీ సంక్షేమశాఖ అధికారులకు నివేదిక పంపించారు. ప్రస్తుతం ఈ ఉద్యోగులంతా సర్ ప్రక్రియలో ఉన్నారు.. ఆ బాధ్యతలు ముగియగానే వసతి గృహాల్లో కేర్ టేకర్ విధుల్లో చేరనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 993 వసతి గృహాల్లో 85 వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 400కుపైగా హాస్టళ్లలో వార్డెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వార్డెన్లకు రెండు, మూడు హాస్టళ్లకు ఇంచార్జ్‌లుగా నియమించారు. ఈ సమస్యను గమనించిన ప్రభుత్వం ప్రత్యాయ్నాయంగా 222 మంది కేర్ టేకర్లను నియమించాలని నిర్ణయం తీసుకుంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, వీఆర్ఏలు వార్డెన్ విధుల్ని నిర్వహిస్తారు. వసతి గృహాల్లో రోజూ మూడు పూటల విద్యార్థులకు అందుబాటులో ఉటంటారు.. వారందిరి పరిరక్షణ బాధ్యతల్ని కేర్ టేకర్లుగా వీరే నిర్వర్తించనున్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు చిన్న చిన్న ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాల్ని ప్రభుత్వం సమకూరుస్తోంది. హ్యాంగర్లు, డ్రైయింగ్ హ్యాంగర్లు, బాత్‌రూంలో అవసరమైన వస్తువుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని కోసం జిల్లా కలెక్టర్లకు రూ.4.95 కోట్ల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. అలాగే హాస్టల్స్‌లోకి దోమలు రాకుండా మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేయిస్తోంది.. పారిశుధ్య నిర్వహణకు శానిటేషన్ కిట్లు కూడా అందిస్తున్నారు. మొత్తం 16 జిల్లాలోని 130 హాస్టళ్ల పరిధిలో రూ.16.55 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చింది. ఏపీపీఎస్సీ ద్వారా తొలిసారి అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అకడమిక్ పనితీరు, ఉన్నత విద్యాభ్యాసం, సర్వీసు అనుభవం, గ్రాడ్యుయేషన్ తర్వాత సీనియారిటీ ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు

జగన్ మైండ్ గేమ్ స్టార్ట్..!



నెల్లూరు, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పిలుపులు, వేస్తున్న పావులు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆయన సాగిస్తున్న సుదీర్ఘ పోరాటంలో.. అనూహ్యంగా అధికార కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీలను లక్ష్యంగా చేసుకోవడం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఎన్ని రకాల వివరణలు ఇచ్చినా, గణాంకాలు ముందుంచినా డీఎస్సీపై తన ఆరోపణలకే కట్టుబడి ఉన్న జగన్.. ఈ క్రమంలో టీడీపీతో సాగుతున్న కూటమి నుంచి బీజేపీ, జనసేన తక్షణమే బయటకు రావాలి అని డిమాండ్ చేయడం వెనుక ఎలాంటి వ్యూహం ఉందనేది ఆసక్తికరంగా మారింది.గత కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ పెద్దలతో జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం బహిరంగ రహస్యమే. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలోకి వచ్చాక కానీ ఆయన కేంద్ర ప్రభుత్వంపై లేదా ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు చేసిన దాఖలాలు లేవు. అలాంటి జగన్, ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి నుంచి బీజేపీ, జనసేన వైదొలగాలని గొంతు ఎత్తడం వెనుక ప్రధానంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే పెద్ద వ్యూహం దాగి ఉందనేది పొలిటికల్ ఎనలిస్ట్‌ల ప్రాథమిక అంచనా. 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్లే వైఎస్ఆర్‌సీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా భవిష్యత్ సమరాల నాటికి ఈ బంధంలో చీలికలు తెస్తే తప్ప, రాజకీయంగా కోలుకోవడం కష్టమనే ఆలోచనతోనే జగన్ ఈ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారని భావించవచ్చు.డీఎస్సీ వివాదాన్ని కేవలం విద్యాశాఖ , టీడీపీ ప్రభుత్వ వైఫల్యంగా మాత్రమే కాకుండా, మొత్తం కూటమి ప్రభుత్వ నైతిక వైఫల్యంగా చిత్రించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని మండిపడుతున్న ఆయన, ఈ పాపంలో బీజేపీ, జనసేనలు కూడా భాగస్వాములు కాకూడదంటే వెంటనే బయటకు రావాలని నైతిక ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి భాగస్వామ్య పక్షాల్లో అంతర్గత అనుమానాలను, విభేదాలను రేకెత్తించడం ద్వారా టీడీపీని ఒంటరిని చేయాలనేది జగన్ వ్యూహంలో భాగం. ఇటీవల కాక్రోచ్ కామెంట్స్, పోరాట వ్యూహాలపై జగన్ మాట్లాడిన తీరును చూస్తే.. ఇది కేవలం కూటమిని విచ్ఛిన్నం చేసే వ్యూహమే కాకుండా, రాబోయే రోజుల్లో కేంద్రంలోని బీజేపీపై కూడా పూర్తిస్థాయిలో వ్యతిరేక గళం విప్పడానికి ఇస్తున్న ముందస్తు సంకేతామా అనే కోణంలోనూ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇన్నాళ్లూ కేంద్రంతో మైత్రిని కొనసాగించినా తమకు దక్కిన రాజకీయ ప్రయోజనం ఏమీ లేదని, ప్రతిపక్షంగా నిలదొక్కుకోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒకేసారి విరుచుకుపడటమే ఏకైక మార్గమని వైఎస్ఆర్‌సీపీ భావిస్తూ ఉండవచ్చు.ఈ విమర్శలు ఫలిస్తాయా అంటే ఆచరణలో అది సాధ్యపడేలా కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన, కేంద్రంలోని బీజేపీ నాయకత్వం టీడీపీతో అత్యంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తు న్నాయి. జగన్ చేస్తున్న ఈ డిమాండ్లను కూటమి నేతలు తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు. తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, క్యాడర్‌లో ఉత్సాహం నింపడానికి జగన్ ఆడుతున్న మైండ్ గేమ్ ఇది తప్ప, దీనివల్ల కూటమి విచ్ఛిన్నమయ్యే అవకాశం శూన్యమని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. డీఎస్సీ అక్రమాల నెపంతో కూటమి పునాదులను కదిలించేందుకు జగన్ చేస్తున్న ఈ ప్రయత్నం ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందో లేక కేవలం ఒక రాజకీయ ప్రకటనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి.

ఆరు లైన్లు రహదారి అడుగులు

గుంటూరు, : తెలుగు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన రహదారుల్లో నేషనల్ హైవే 65 ఒకటి. తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లే కీలకమార్గాల్లో ఒకటైన ఈ హైదరాబాద్– విజయవాడ మధ్య రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర రహదారి, రవాణా శాఖ కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా ఎన్‌హెచ్–65 రహదారిని 6 వరుసలుగా విస్తరించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. ఈ విస్తరణ ప్రాజెక్టులో భాగంగా నల్గొండ జిల్లా పరిధిలోని 62.20 కిలోమీటర్ల నుంచి 126.800 కిమీ వరకు రహదారిని విస్తరించనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల చట్టం–1956లోని సెక్షన్ 3ఏ(1) కింద కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది.నేషనల్ హైవే 65 రోడ్డు విస్తరణ పనుల కోసం నల్గొండ జిల్లాలోని చిట్యాల, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో భూసేకరణ చేయనున్నారు. వీటిలోని వెలిమినేడు, వట్టిమర్తి, చిట్యాల, నార్కెట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం, చెరువుగట్టు, పామనగుండ్ల, దుగ్గేవల్లి, అయితిపాముల, చందంపల్లి, నకిరేకల్, కొర్లపహాడ్, ఇనుపాముల గ్రామాల పరిధిలోని 70 సర్వే నంబర్ల నుంచి మొత్తం 6.32 హెక్టార్ల వ్యవసాయ, వ్యవసాయేతర భూములను ఈ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం సేకరించనుంది.ప్రభుత్వం జారీ చేసిన ఈ భూసేకరణ నోటిఫికేషన్‌పై ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉన్న భూఉ జమానులు లేదా సంబంధిత వ్యక్తులు 21 రోజుల్లోగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఖీఆూ)కి నివేదించుకోవాలని అందులో నూచించారు. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ నమగ్రంగా పరిశీలించిన తరువాత అధికారులు ల్యాండ్ అక్విజిషన్ ప్రాజెక్టుకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారని తెలుస్తోంది. హైదరాబాద్– విజయవాడ రూట్ 6 లేన్లుగా విస్తరిస్తే ముఖ్యంగా పండుగ సమయాల్లో ఏర్పడే భారీ రద్దీని కొంతమేర నియంత్రించే అవకాశం ఉంటుంది.

కులాల చుట్టే పోలరైజేషన్.....

కాకినాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే కుల సమీకరణాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయనే అభిప్రాయం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు ఈ ప్రభావం మరో రూపంలో కనిపిస్తోంది. ముఖ్యంగా యువతలో రాజకీయ ఆసక్తి పెరగడం ఒకవైపు సానుకూల పరిణామంగా కనిపిస్తున్నప్పటికీ, సామాజిక వర్గాల ఆధారంగా వారు విడిపోతున్న తీరు మాత్రం చర్చకు దారితీస్తోంది.గతంలో కులం, రాజకీయాల విషయంలో పెద్దల మధ్య ఎక్కువగా చర్చలు జరిగేవి. యువత మాత్రం వాటికి కొంత దూరంగా ఉండేది. తమ చదువు, ఉద్యోగం, వ్యక్తిగత భవిష్యత్తుపైనే ఎక్కువగా దృష్టి పెట్టేది. కానీ సామాజిక మాధ్యమాలు విస్తరించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. రాజకీయ నాయకుల ప్రసంగాలు, అభిమాన సంఘాల కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులు నేరుగా యువతను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో తమకు నచ్చిన పార్టీ లేదా నాయకుడి పట్ల కొందరు యువకులు తీవ్ర అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు.రాజకీయ చైతన్యం పెరగడం ప్రజాస్వామ్యానికి మంచిదే. యువత విధానాలను ప్రశ్నించడం, ప్రభుత్వ పనితీరుపై చర్చించడం, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడం ఆరోగ్యకరమైన పరిణామాలే. కానీ రాజకీయ అభిమానం సామాజిక వర్గ గుర్తింపుతో కలిసిపోయినప్పుడు పరిస్థితి మరో విధంగా మారే అవకాశం ఉంటుంది. ఒక నాయకుడిని ఆయన విధానాల కోసం కాకుండా తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మాత్రమే చూడటం రాజకీయ చర్చను సంకుచితం చేస్తుంది.ఇటీవల ఒక ప్రముఖ రాజకీయ నాయకుడి జన్మదిన వేడుకల సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో యువత పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం ఈ చర్చకు మరింత బలం ఇచ్చింది.

ఉల్లిగడ్డ పాట్లులో ఉన్న లాభాలు..!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

వ్యాయామం చేయకుండానే బరువు తగ్గొచ్చు!

నేటి కాలంలో చక్కెర లేనిదే మన రోజు గడవదు. ఉదయం తాగే టీ, కాఫీ నుంచి రాత్రి తినే స్వీట్ల వరకు ప్రతి దాంట్లోనూ పంచదార ఒక అంతర్భాగమైపోయింది. అయితే, ఈ తీపి పదార్థాలు శరీరానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అధిక బరువు, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు మరియు దంత క్షయానికి చక్కెర ప్రధాన కారణం. మరి కేవలం ఆహారంలో చక్కెరను పక్కన పెడితే ఎంత బరువు తగ్గొచ్చో తెలుసా? బరువు తగ్గాలని కఠినమైన వర్కౌట్లు చేస్తున్నా ఫలితం రావడం లేదా? అయితే మీరు తీసుకునే తీపి పదార్థాలపై ఒక్కసారి కన్నేయండి.

డాక్టర్ సుధీర్ కుమార్ ఒక 40 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుని ఈ లెక్కలు వివరించారు. కేవలం పైన చెప్పిన ఆహార పదార్థాలను మానేయడం ద్వారా, సదరు వ్యక్తి నెలకు సుమారు 1.5 కిలోల బరువు తగ్గుతారని డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఏ విధమైన కొత్త వ్యాయామాలు చేయకుండానే ఏడాదికి సుమారు 18 కిలోల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. లిక్విడ్ క్యాలరీల (సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్) వల్ల కడుపు నిండిన అనుభూతి కలగదు. వీటిని చాలా త్వరగా తాగేయొచ్చు, దీనివల్ల మనం తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి ఇస్తాం.

అందుకే ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్ మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమవుతున్నాయి. బయట దొరికే ఆహార పదార్థాలు కొనేముందు వాటిపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్ చదవండి. సాధ్యమైనంత వరకు సహజమైన వండ్లనే తినండి, రసాలు కాదు.చక్కెరను తగ్గించడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవల్స్ కూడా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. చక్కెరను మానేయడం అనేది కేవలం బరువు తగ్గడానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ముఖ్యం. అయితే ఈ లెక్కలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కాబట్టి మీ వయస్సు, ఆరోగ్య స్థితిని బట్టి సరైన డైట్ ప్లాన్ కోసం నిపుణులను సంప్రదించడం మంచిది.



బొప్పాయి తింటే..!



బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ
సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయిలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారం సమయంలో బొప్పాయి పండును తినడం ఉత్తమం. ఇది రోజంతా జీర్ణవ్యవస్థలో నమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, బొప్పాయి ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది కాబట్టి, రాత్రిపూట కూడా తినవచ్చు. కానీ భోజనం తర్వాత కనీసం 3 నుంచి 4 గంటల వరకు పండ్లు తినకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే భోజనం చేసిన వెంటనే తినడం వల్ల జీర్ణవ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అల్పాహారంగా బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. కడుపును తేలికగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి శక్తి లభిస్తుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలోనూ సహాయపడుతుంది. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అలా కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావిస్తే మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయితే మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపోయే సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం.. మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల
చిన్న విశ్రాంతి వల్ల పని సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వారికి లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్‌లా పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా ఉత్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే: మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దాటితే మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట కంటే ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.

ఒక్క ఇన్‌స్టా పోస్ట్‌కే అన్ని లక్షలా!.....



ఒకప్పుడు హీరో హీరోయిన్ల సంపాదన అంటే సినిమాల రెమ్యూనరేషన్, బ్రాండ్ ప్రకటనలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సోషల్ మీడియాలో లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్న సెలబ్రిటీలు ఇప్పుడు తమ డిజిటల్ ప్రభావాన్ని కోట్ల రూపాయల ఆదాయంగా మార్చుకుంటున్నారు. ఈ కొత్త ట్రెండ్‌లో అగ్రస్థానంలో నిలుస్తున్న వారిలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఒకరు. శ్రీదేవి వారసురాలిగా వెండితెరకు పరిచయమైన ఆమె, ఇప్పుడు సినిమాలతో పాటు సోషల్ మీడియా ద్వారా కూడా భారీ ఆదాయాన్ని ఆర్జిస్తోంది. జాన్వీ కపూర్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 2.68 కోట్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఎక్స్ వంటి ఇతర సోషల్ మీడియా వేదికల్లో కూడా ఆమెకు విశేష ఆదరణ ఉంది. ఈ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను, ఒక బిజినెస్ గా మలచుకోవడంలో ఆమె సక్సెస్ అయ్యారు. ప్రస్తుతం దేశీయ, అంతర్జాతీయ స్థాయి బ్రాండ్లు తమ ఉత్పత్తుల బ్రాండ్ అంబాసిడర్ గా జాన్వీ కపూర్‌ను ఎంపిక చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి. దీంతో ఆమె సోషల్ మీడియా అకౌంట్లు ప్రముఖ కంపెనీలకు అత్యంత విలువైన డిజిటల్ ప్రమోషన్ వేదికలుగా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, జాన్వీ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో చేసే ఒక్క ప్రమోషనల్ పోస్ట్ కోసం సుమారు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పారితోషికం అందుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే ఎక్స్ వేదికపై చేసే ఒక్కో బ్రాండెడ్ పోస్టుకూ లక్షల్లోనే చార్జ్ చేస్తున్నట్లు ప్రచారం ఉంది. కేవలం పోస్టులు మాత్రమే కాకుండా, ప్రముఖ బ్రాండ్లతో ఒప్పందాలు కూడా ఆమె ఆదాయాన్ని మరింత పెంచుతున్నాయి. ఒప్పో, లెన్స్‌కార్ట్, తుమి, హావెల్స్ వంటి ప్రముఖ సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఆమె, ఈ ఒప్పందాల ద్వారా ఏడాదికి కోట్లల్లోనే సంపాదిస్తున్నట్లు సినీ, మార్కెటింగ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రతి నెల లైఫ్ స్టైల్, బ్యూటీ, ఫ్యాషన్, గ్యాడ్జెట్స్, టెక్నాలజీ ఉత్పత్తులకు సంబంధించిన అనేక బ్రాండ్ ప్రమోషన్లు ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో కనిపిస్తుంటాయి.

శ్రద్ధ 'ఈఠ'కు ఊరట.. మద్దతుగా నిలిచిన ఫ్యామిలీ..!



శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో, లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'ఈఠ'. మరాఠీ 'లవాణి' కళాకారిణి 'విఠాబాయి నారాయణ్ గావ్‌కర్' జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ బయోపిక్ నుంచి జూన్ 23న టీజర్ విడుదలై వివాదంలో చిక్కుకుంది. 'ఈఠ' టైటిల్ పేరుపై రాజకీయపార్టీ ఎన్‌సీపీ, విఠాబాయి కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. విఠాబాయి మహారాష్ట్రకు చెందిన గొప్ప జానపద కళాకారిణి. ఆమె జీవితం ఆధారంగా వస్తోన్న ఈ సినిమాకు ఆమె పేరే ఉండాలి అని సూచించారు. అయితే తాజాగా శ్రద్ధాకపూర్ నటిస్తున్న 'ఈఠ'కు ప్రముఖ లావణి కళాకారిణి విఠాబాయి నారాయణ్ గావ్‌కర్ కుమార్తె మంగళా బన్సోడే కరవడికర్ మద్దతు తెలిపారు. ''ఈఠ' టైటిల్ విషయంలో మా కుటుంబానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ టైటిల్ చాలా సముచితమైనది, ఎందుకంటే మా అమ్మ ప్రదర్శనలు ఇచ్చిన గ్రామాల్లోని ప్రజలు ఆమెను తరచుగా 'ఈఠ' అని పిలిచేవారు' అని తెలపగా.. మొత్తానికి ఈ సినిమాకు ఊరట కలిగినట్లు అయింది.

ఆ స్టార్ హీరో వల్ల నాకు గుర్తింపు వచ్చింది..

యంగ్ హీరోయిన్ శ్రద్ధా దాస్ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ భాషల్లో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు . మరీ ముఖ్యంగా టాలీవుడ్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన 2009లో వచ్చిన 'ఆర్య-2' సినిమాలో నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో హిట్లు రాకపోవడంతో ఇక్కడ అవకాశాలు తగ్గాయి. దీంతో ఆమె బాలీవుడ్ వైపు అడుగులు వేశారు. ప్రస్తుతం హిందీలో వరుస ప్రాజెక్టులు చేస్తూ బిజీగా మారిన శ్రద్ధా దాస్, ఇటీవల 'త్రికాల' అనే మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను అలరించారు. ఈ నేపథ్యంలో తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రద్ధా దాస్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అల్లు అర్జున్‌కు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ఆమె చాలా ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. అల్లు అర్జున్ సినిమాలకు తెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా ఏ రేంజ్‌లో ఆదరణ ఉంటుందో శ్రద్ధా దాస్ గుర్తుచేసుకున్నారు. బన్నీ నటించిన చిత్రాలకు తమిళం, మలయాళంలోకి డబ్ అయినప్పుడు కూడా అక్కడ థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతాయని ఆమె చెప్పారు. దక్షిణాదిలోనే కాకుండా, ఉత్తరాదిలోకూడా ఆయన డబ్బింగ్ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉందని తెలిపారు. అల్లు అర్జున్ చిత్రాల వల్లే తనకు నార్త్ ఇండియాలో కూడా మంచి గుర్తింపు లభించిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.



రియా శింబుకు కోలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్!



యంగ్ బ్యూటీ రియా శింబు తమిళ, మలయాళ చిత్రాలతో నటిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేశారు. 'కప్' మూవీతో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి వచ్చిన ఆమె 'సర్వం మాయ' సినిమాతో ఫుల్ ఫేమ్ రాబట్టుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఊహించని క్రేజ్ రాబట్టుకున్న రియా ప్రస్తుతం తమిళంలో మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ సరసన చియాన్-63 ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ఆనంద శంకర్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 60 ఏళ్ల విక్రమ్‌తో 21ఏళ్లున్న రియా శింబు రొమాన్స్ చేస్తుండటం విశేషం. చియాన్ విక్రమ్ సినిమాతో పాటు, తాజాగా రియా శింబు కోలీవుడ్‌లో మరో లక్కీ ఆఫర్ దక్కించుకున్నట్లు టాక్ . టాలెంటెడ్ యాక్టర్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా రాబోతున్న సరికొత్త చిత్రంలో రియా శింబు హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. ప్రసిద్ధ దర్శకురాలు కిరుత్తిగ ఉదయనిధి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన షూటింగ్ కూడా శరవేగంగా ప్రారంభం కాగా.. మరో వారం రోజుల పాటు నిర్విరామంగా కొనసాగించి ముఖ్యమైన సీన్స్ పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారట.

మానవ సంబంధాల మధ్య ఉండే సంక్లిష్టమైన భావోద్వేగాలను, పాత్రల మధ్య కెమిస్ట్రీని వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంలో దర్శకురాలు కిరుత్తిగ ఉదయనిధికి మంచి పేరుంది. అందువల్ల, విజయ్ సేతుపతి, రియా శింబు కాంబినేషన్‌లో ఆమె నుండి ఒక మంచి ఎమోషనల్ అండ్ ఇంట్రెస్టింగ్ డ్రామా రాబోతున్నట్లు నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. కోలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ స్టూడియోస్ భారీ నిర్మాణ విలువలతో, అద్భుతమైన విజువల్స్‌తో ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com